# మాజీ మంత్రి మోత్కుపల్లి ప్రకటన ఉమ్మడి జిల్లాలో సంచలనం



- బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తుందా.. మరోసారి బెంగపడతాడా..!

16లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 18, జూలై 2023 16 పేజీలు










# రుణం అందేనా..?


ఈ ఏడు వానాకాల సీజన్ మొదలు కావడంతో అన్నదాతలు ఇప్పటికే భూములు చదును చేసుకొని పంటల సాగుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో పంట రుణాల కోసం పరుగులు పెడుతున్నారు. అయినా ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయలేదు. దీంతో పంట రుణాలు చెల్లించాలా వద్దా అనే అనుమానంలో ఉన్న జిల్లా రైతులకు ప్రస్తుత సాగు అగమ్యగోచరంగా మారింది. ఎన్నికల సమయంలో లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

- పంట రుణాల చెల్లింపునకు అన్నదాతల ఊగిసలాట
- రైతులకు తప్పని బ్యాంకుల ఒత్తిళ్లు
- అయోమయంలో రైతులు
- కొత్త రుణాల కోసం తప్పని ఎదురు చూపులు

వివరాలు 2లో..

నల్లగొండ టౌన్ ప్రభాతవార్త

గతంలో దశల వారీగా రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఈసారి ఏకకాలంలో రూ.లక్ష రుణ మాఫీ చేస్తామని చెప్పిన బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం లేదు. జిల్లాలో 5లక్షల 29వేల 491 మంది రైతులు ఉన్నారు. ఇందులో గత ఏడాది 4లక్షల 32వేల 354మంది రైతులు పంట రుణాలను తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 11 డిసెంబర్, 2018లోపు పంట రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించే అవకాశాలు ఉన్నాయి. ఆ తర్వాత రుణం తీసుకున్న రైతులకు మాఫీ వర్తించదని



## స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లల భవితకు చేటు

పిల్లల సెల్‌ఫోన్ వినియోగంపై తల్లిదండ్రుల ఆందోళన

ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయంటున్న వైద్యనిపుణులు

ఆటలపట్ల ఆసక్తి పెంచడం ద్వారా నియంత్రించొచ్చంటున్న మానసిక వైద్యులు

ప్రభాతవార్త-నల్లగొండ : రెండేళ్లు నిండని పిల్లలు కూడా ఫోన్ గేమ్స్ ఆడుతున్నారు. కార్టూన్ వీడియోలు చూసేస్తున్నారు. వారి చేతిలోంచి ఫోన్ తీసుకుంటే అల్లరిచేసి ఇచ్చేదాకా పట్టుబడతారు. పిల్లలున్న ప్రతి ఇంట్లో తల్లిదండ్రులకు పెద్దసమస్యగా మారింది. భోజనం చేయాలంటే ఫోన్ ఇస్తే బుద్ధిగా తింటారని తల్లిదండ్రులే వారికి అలవాటుచేసి చివరికి ఎలా మాన్పించాలో అని తలలుపట్టుకుంటున్నారు. వయసుతోపాటు వినియోగం పెరుగుతుందేతప్ప తగ్గడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30లక్షల జనాబా ఉంటే ఇందులో సగానికి పైగా జనాభాకు సెల్‌ఫోన్లు అందుబాటులో ఉన్నట్లు నిర్వహించిన సర్వేలో తేలింది. కరోనా సమయంలో ఆన్‌లైన్ విద్య అందుబాటులోకి రావడంతో


2లో...

## కార్మికుల సమ్మె ఉధృతికి కార్యాచరణ

నేడు ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు

21న కలెక్టరేట్‌ల ముట్టడి

2లో...





ప్రభాతవార్త, సూర్యాపేట : సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు ఈ నెల 6 నుండి నిరవధిక సమ్మెను చేపట్టారు. సోమవారం సమ్మె 12వ రోజుకు చేరింది. నేటి నుండి సమ్మెను ఉధృతం చేయాలని జెఎసి నాయకులు నిర్ణయించారు. ప్రభుత్వం ఏ మాత్రం సమస్యల పరిష్కారం విషయంలో స్పందించడం లేదని గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జెఎసి నాయకులు సమ్మె ఉధృతికి కార్యాచరణను రూపొందించారు. ఈ నెల 18న నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేసి ధర్నా నిర్వహించనున్నట్లు జెఎసి నాయకులు పేర్కొన్నారు. 19న మండల కేంద్రాల్లో రాజకీయ పార్టీల, ట్రేడ్ యూనియన్‌ల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ నెల 20న సమస్యలు పరిష్కరించాలని

## యాదాద్రి ఆలయ పరిధిలో పొంగి పొర్లుతున్న డ్రైనేజీ



16లో...

# రుణం అందేనా..?

మొదటి పేజీ తరువాయి

తెలుస్తోంది. అయితే లక్షలోపు రుణం మాఫీచేస్తే దాదాపుగా జిల్లాలో 4లక్షల 28వేల మంది రైతులు లబ్ధి పొందనున్నారు. కానీ ప్రభుత్వం ప్రకటనకు ముందేరుణం చెల్లిస్తే మాఫీ వర్తింస్తుందో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో రుణం చెల్లించేందుకు అన్నదాతలు వెనకడుగు వేయగా వానాకాలం సాగుకు కష్టాలు తప్పడం లేదు. ఈసారి రుణ ప్రక్రియ మరింత ఆలస్యం కావడంతో ఖరీఫ్ సాగుపై అయోమయం నెలకొంది. దీనికితోడు పెట్టుబడి సహాయం కూడా ఆలస్యమవుతుండటంతో ఇప్పటికే విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు దుకాణాలకు చేరుకుంటున్న రైతులకు నానా అవస్థలు పడుతున్నారు. మాఫీపై కరువైన స్పష్టత, వానాకాలం సీజన్ ప్రారంభం కావస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రుణమాఫీపై స్పష్టత కరువైంది. అసలు ఏప్రిల్, మే మాసాలలోనే వానాకాలం రుణాలను అందజేస్తే రైతులు పంటల సాగుకు సిద్ధమవుతారు. ఇదిలా ఉంటే ఈయేడు వర్షాలు కూడా తొందరగా కురిసే అవకాశం కనిపించడంతో ఎరువులు, విత్తనాల కోసం దుకాణాలకు బారులు తీరుతున్నా రైతులకు రుణమాఫీపై బ్యాంకులు ఎలాంటి ప్రభుత్వం నుంచిఆదేశాలు రాలేదని చెప్పడంతో ఆందోళనకు గురవుతున్నారు. దీంతో రుణాలను రెన్యువల్ చేసేందుకు రైతులు వెనకడుగు వేయగా ప్రస్తుతం బ్యాంకు రుణాలు చెల్లించని పక్షంలో కొత్త రుణాలు ఇవ్వరని ఆందోళనకు గురవుతున్నారు. గతంలో కుటుంబంలో ఒకరికి మాత్రమే ఒకరికి మాత్రమే రూ.లక్ష వరకు రుణమాఫీ చేయగా ఈసారి నిబంధనలు ఎలా ఉంటాయోనని అధికారులు అన్నదాతల నివృత్తి చేయలేక తర్జన భర్జన పడుతున్నారు. ఇకనైనా రుణమాఫీపై గందరగోళ పరిస్థితులకు ప్రభుత్వం తెరదించుతూ రైతులకు రుణాలు మంజూరు చేస్తేనే సాగు పనులు ఊపందుకుంటాయని రైతులు చెపుతున్నారు.

## జాడలేని ఫసల్ బీమా..

జిల్లాలో వానాకాలం సాగు పనులు రైతులు ఇప్పటికే ప్రారంభించారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీపై ఇంకా స్పష్టత ఇవ్వకపోవడంతో కనీసం ఫసల్ బీమా డబ్బులైనా అందుతాయని ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం తన వాటా చెల్లించిన రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఫసల్ బీమా డబ్బులలోతన వాటా చెల్లించకపోవడంతో అన్నదాతలు వానాకాలం సాగుపై ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే బ్యాంకుల నుంచి రైతులు తీసుకున్న రుణాలు చెల్లిస్తేనే ఈ యేడాది కొత్తరుణాలు ఇస్తామని స్పష్టం చేయడంతో ప్రైవేట్అప్పులు తెచ్చుకొని రైతులు విత్తనాలు, ఎరువులను కొనుగోలు చేయక తప్పడం లేదు. మరో పక్షం రోజుల్లో విత్తనాలు విత్తుకునే సమయం ఆసన్నమవుతుండగా ఇప్పటికే రుతు పవనాలు సైతం అన్నదాతలను సాగువైపు సాగువైపు మళ్లించగా సాగు కష్టాలు తీరే మార్గం ఎపుడు దొరుకుతుందా అని ఆలోచిస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నదాతలు అంటున్నారు.

## అధిక వడ్డీకి రుణాలు..

జిల్లా రైతులు సాగుకు సన్నద్ధమవుతుండగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.లక్ష రుణమాఫీ చేయకపోగా, రైతులకు ఫసల్ బీమా డబ్బులు మంజూరు కాకపోవడంతో అధిక వడ్డీలకు రుణాలు తీసుకువచ్చి సాగు పనులు ప్రారంభిస్తున్నారు. రుణం రాగానే అప్పు తీరుస్తామంటూ వడ్డీ వ్యాపారుల నుంచి అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. కొందరు రైతులైతే బంగారు ఆభరణాలను తాకట్టుపెట్టి మరీ పెట్టుబడులు పెడుతున్నారు. అప్పు చేసే స్థోమత లేని చిన్న, సన్నకారు రైతులు మాత్రం రుణం వచ్చేవరకు సాగు పనుల జోలికి వెళ్లడం లేదు. ఎదురు పడ్డనేతలకు తమ గోడు చెపుతున్నా సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపడంలేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో రుణం చేతికి వస్తేనే సాగు పనులు ఊపందుకుంటాయని లేనిపక్షంలో అదనుదాటి పోతే అసలుకే మోసం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు.

### ఇబ్బందులు తప్పడం లేదు..
### : తండు నరేష్ (రైతు, కంచనపల్లి)

నాకు 5ఎకరాల పొలం ఉంది. గత సంవత్సరం బ్యాంక్ నుంచి రూ.లక్ష అప్పుగా తీసుకున్నాను. కెసిఆర్ రుణమాఫీ ప్రకటించడంతో చాలా సంతోషపడిపోయాం. కానీ ఇప్పటి వరకు రుణం మాఫీకాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.



### రుణమాఫీని ఒకేసారి మాఫీ చేయాలి..
### బండ శ్రీశైలం, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

గతంలో నాలుగు విడతలలో రూ.లక్ష రుణాన్ని మాఫీ చేశారు. ఏడాది రూ.25వేల చొప్పున మాఫీ చేస్తే బ్యాంకులకే రైతులు రూ.15వేల వడ్డీ చెల్లించాల్సి వస్తోంది. దీంతో నాలుగేళ్ల తర్వాత కేవలం వడ్డీ మాత్రమే మాఫీ అయి రూ.లక్ష రుణం యధావిధిగా ఉంటుంది. ఒకేసారి రుణం మొత్తం మాఫీ చేస్తే రైతులు కొత్త రుణం తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. రైతులకు పంట రుణాలు రాక, రైతుబంధు లేక, రుణమాఫీ చేయకపోవడంతో పంటకు పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఆదేశాలు రాగానే రుణ ప్రక్రియ..
### సూర్యం (లీడ్ బ్యాంక్ మేనేజర్, నల్లగొండ)

పంట రుణాల మాఫీపై ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శకాలు అందలేదు. సకాలంలోరుణం చెల్లించిన రుణమాఫీకి ఇబ్బందులు ఉండవు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందగానే రుణ ప్రక్రియ ప్రారంభమవుతోంది. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకుంటున్నాం.



# కార్మికుల సమ్మె ఉధృతికి కార్యాచరణ

మొదటి పేజీ తరువాయి

గ్రామపంచాయితీలలో తీర్మానం చేయనున్నారు. 21న కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమం నిర్వహించేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. 12 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్చలు జరపకపోవడం, సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడాన్ని జెఎసి నాయకులు విమర్శిస్తున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయితీల్లో 50 వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఏళ్ల తరబడి సర్వీస్ క్రమబద్ధీకరణ జరగక చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతున్నారు. కుటుంబాలు గడవడం కష్టతరంగా తయారైంది. గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు ఇతర పనుల సత్వర పూర్తికి అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. నేటి నుండి అత్యవసర సేవలు కూడా నిలిపివేసేందుకు కార్మికులు, జెఎసి నాయకులు సమాయాత్తమవుతున్నారు. మంచి నీరు, విద్యుత్, వీధి దీపాలు తదితర అత్యవసర సేవలను నిలిపివేసేందుకు నిర్ణయించారు. ఇదిలా ఉండగా హరితహారం మొక్కలకు, పల్లె ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరు పోసేవారు కరువయ్యారు. ఎండ తీవ్రంగా ఉండడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. గ్రామపంచాయితీల సర్పంచ్‌లు ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టినప్పటికీ ఆశించిన స్థాయిలో గ్రామాల్లో పనులు పూర్తి కావడం లేదు. మురుగు కాలువలు అధ్వాన్నంగా తయారయ్యాయి. దుర్వాసన వస్తుంది. వీధుల్లో చెత్త చెదారం పేరుకుపోయింది. ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్తను తీసుకెళ్లడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంచీ నీటి ట్యాంకులలో అపరిశుభ్రత చోటుచేసుకుంటుంది. గ్రామపంచాయితీ కార్యాలయాలను శుభ్రం చేయకపోవడంతో దుమ్ము పేరుకుపోతుంది. గ్రామాల్లో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేసేందుకు చొరవ తీసుకోకపోవడంతో నేటి నుండి సమ్మె ఉధృతి చేయనున్నారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చేంత వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని జెఎసి నాయకులు తేల్చి చెబుతున్నారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులు కూడా వారి సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ప్రోత్సహిస్తున్నారు. సర్వీస్ తప్పనిసరిగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లను తొలగించడంతో గత రెండేళ్లుగా గ్రామపంచాయితీ కార్మికులు పారిశుద్య పనులు చేపడుతున్నారు. 12 రోజులుగా సమ్మె చేస్తుండడంతో పాఠశాలల్లో పారిశుద్య పనులు నిలిచిపోయాయి. ప్రధానోపాధ్యాయులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. కూలీలతో పనులు చేయించుకుంటున్నారు. లేని పక్షంలో దుర్వాసన వచ్చి విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో స్కావెంజర్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని పలువురు ఎస్ఎంసి సభ్యులు కోరుతున్నారు.

# స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లల భవితకు చేటు

మొదటి పేజీ తరువాయి

వినియోగం బాగా పెరిగిందని వార్షిక విద్యాస్థితి నివేదిక తేల్చింది. 2018కంటే ముందు 29.6శాతం ఉన్న వినియోగం 2022 వచ్చేసరికి 67.6శాతానికి పెరిగిందని గుర్తించారు. ప్రైవేటు పాఠశాలల్లో 79శాతం మంది పిల్లలు స్మార్ట్‌ఫోన్‌ను వినియోగిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో 63.7శాతం మంది వాడుతున్నట్లు పేర్కొన్నారు.

### స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం..

స్మార్ట్‌ఫోన్ వినియోగం పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ అలవాటును మాన్పించడానికి వైద్యులను సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎక్కువగా సెల్‌ఫోన్ వినియోగించే వారిని ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. వినియోగించే సమయం ఎక్కువగా ఉంటే..వీడియో గేమ్స్‌లో ఎక్కువసేపు నిమగ్నమైతే..ఆపిల్లల మానసిక స్థితి సరిగా ఉండదు. ప్రతిదానికి పేచిపెడుతుంటారు. విసుగు, కోసం పెరిగిపోతుంది. ఆలోచన విధానం మారిపోతుంది. సహజంగా ఉండే సామర్థ్యాలు తగ్గిపోతాయి. మొడికేస్తుంటారు. నిద్ర లేమి, ఊబకాయం, వినికిడి సమస్యలు, కంటి వ్యాధులు, శారీరక, మానసిక సమస్యలు ఏర్పడతాయి.

### ఆటల పట్ల ఆసక్తి కలిగేలా నేర్పించాలి...

తరచూ ఫోన్లలో ఉండే పిల్లలకు వారికి ఇతర ఆటలపట్ల ఆసక్తి కలిగేలా వాటిని నేర్పించాలి. ఇంట్లో ఉన్నప్పుడు చెస్, క్యారమ్స్ పులిమేక లాంటి ఆటలు ఆడేలా ప్రోత్సహించాలి. సాయంత్రం వేళ క్రికెట్, స్విమ్మింగ్ తదితర ఆటలు ఆడుకునేందుకు అవకాశం కల్పించడంతో స్మార్ట్‌ఫోన్ వినియోగం 90శాతం తగ్గిందని ఆయన అన్నారు.

### ఆట వస్తువులు సమకూర్చాలి...

పిల్లలు ఎంతసేపు ఫోన్‌తో గడుపుతున్నారు అనేది గుర్తించాలి. ఎక్కువ సేపు చూస్తే ఎలాంటి



పరిణామాలు ఉంటాయనే వాటికి సంబంధించి వీడియోలు చూపించాలి. సెల్‌ఫోన్ వాడకానికి కొంత సమయం నిర్ణయించాలి. సాధ్యమైనంత వరకు ఫోన్ అందుబాటులో ఉంచకపోవడం మంచిది. పిల్లలు ఎక్కువసేపు ఫోన్ చూస్తున్నారంటే వారికి తగిన సమయం తల్లిదండ్రులు ఇవ్వకపోవడమే కారణం అని నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఇళ్లలో తల్లిదండ్రులు సెల్‌ఫోన్ చూడటం లేదా టివి చూడటంలో నిమగ్నమైపోతున్నారు. పిల్లలకు ఓ ట్యాబ్ లేదా ఇంకో ఫోన్ ఇచ్చేస్తున్నారు. పిల్లలు ఎక్కువసేపు స్మార్ట్‌ఫోన్‌తో ఉండొద్దు అనుకుంటే..మనం పూర్తిగా మానేయాలి. ఇంటి పనుల్లో పిల్లలను భాగస్వామ్యం చేయండి. కూర్చొని ఆడుకునేందుకు వీలుగా ఆటవస్తువులు సమకూర్చాలి. కథల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. శారీరక శ్రమ కలిగేలా అవుట్‌డోర్ గేమ్స్‌కు తీసుకెళ్లాలి.

### రోజు ఇంట్లో ఆడుకునేలా ప్రోత్సహించాలి...

రోజు ఇంట్లో ఒక ఆటవస్తువును ఇచ్చి ఆడుకునేలా ప్రోత్సహించాలి. పిల్లల ఆసక్తిని బట్టి ఆటబొమ్మలు ఎంచుకొని వాటిని వారికి అందుబాటులో ఉంచడం, టాస్క్ లాంటివి ఇస్తే వాటిని పూర్తిచేయాలనే పట్టుదల పెరుగుతుంది. తల్లి, తండ్రిలో ఒకరు వారితో కలిసి ఆటలో పాల్గొంటూ ప్రోత్సహించాలి. సాయంత్రం వేళ బయిటకు తీసుకెళ్లడం, స్నేహితులతో ఆడుకునే అవకాశం కల్పించాలి.

### స్మార్ట్ ఫోన్ వల్ల పిల్లల్లో ఆరోగ్య సమస్యలు ఎక్కువే...

స్మార్ట్‌ఫోన్ ఎక్కువగా వినియోగించడం పట్ల ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యే అవకాశ ఉందని పిల్లల వైద్యనిపుణులు చెబుతున్నారు. కరోనాలో వచ్చిన ఆన్‌లైన్ విద్యను కొన్ని పాఠశాలలు ఇప్పటికీ కొనసాగిస్తున్నాయి. ఇంటి పని, నోట్స్ తదితర వాటిని ఫోన్‌లో పంపించడంతో సెల్‌ఫోన్ వినియోగం తప్పనిసరి అయింది. చరవాణి ఎక్కువ ఉపయోగించే పిల్లలకు తలనొప్పి, కంటి సమస్యలు ఏర్పడుతున్నాయి. రేడియేషన్ ప్రభావంతో ట్యూమర్లు ఏర్పడుతున్నాయి. ఏకాగ్రత లోపిస్తుంది. మందబుద్ధి, సరిగా మాట్లాడలేకపోవడం, చురుకుగా వ్యవహరించలేకపోతున్నారని పిల్లల వైద్య నిపుణులు చెబుతున్నారు.

### పిల్లలకు ఏదో ఒక పని కల్పించాలి..

పిల్లలకు ఏదో ఒక పని కల్పించాలి. ఇటీవల అవుట్‌డోర్ గేమ్స్ ఆడటం లేదని మానసిక వైద్యులు అంటున్నారు. స్కూల్, ఇంటికి రాగానే హోంవర్క్, తర్వాత పిల్లలపై ప్రేమతో సెల్‌ఫోన్ చేతికి ఇస్తున్నారు. పిల్లలు బయిట ఆడుకునే అవకాశం కల్పించాలి. వారికి స్మార్ట్‌ఫోన్ దూరం చేయాలంటే ఆటల్లో నిమగ్నమయ్యేలా చూడాలి. శారీరక శ్రమతో రాత్రి కాగానే నిద్రపోతారు. పిల్లలు ఇంట్లో ఉన్న సమయంలో తల్లిదండ్రులు సెల్‌ఫోన్ చూడటం బాగా తగ్గించుకోవాలని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు.

# సైనికుడి భూమిని కబ్జా చేసిన ఎఎస్ఐ

-ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

-కబ్జా భూమిలో అక్రమంగా చేట్టిన నిర్మాణాలు

: న్యాయం చేయాలని బాధితులు

మిర్యాలగూడ క్రైం, జూలై 17 ప్రభాతవార్త

ఖాళీ భూమి కనిస్తే కబ్జా.. అది పట్టా భూమినైనా..ప్రభుత్వ భూమినైన సరే. కబ్జా చేయడమే పని..దీనికి పాలకులు..అధికారులు వత్తాసు పలుకుతారు. ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బాధితులు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన మేక రవికిరణ్ ఇండియన్ ఆర్మీలో సైనికుడిగా పనిచేస్తున్నారు. అతని నాయనమ్మ మేక సీతమ్మ పేరుమీదతో వారసత్వంగా వచ్చిన భూమి. మిర్యాలగూడ పట్టణం సంతోష్‌నగర్‌లో సర్వే నెం: 874లో 160 గజాల ఇంటి ఖాళీ స్థలం ఉంది. అతను ఈ జూలై 4న అతని భార్య అయిన మేక జమునకు గిఫ్ట్ డిడి రిజిస్ట్రేషన్ చేశారు. స్థలం పక్కనే ఇల్లు నిర్మించుకొని నివాసంముంటున్న ఎఎస్ఐ ప్రభాకర్ తన ఇంటి పక్కనే ఉన్న అ స్థలం అమ్మలాని అనేక మార్లు స్థలం యాజమానులకు ఫోన్లో సంప్రదించారని, వినకపోతే తమకు బెదిరించారని తెలిపారు. స్థలం అమ్మకపోవడంతో మా ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని పేర్కొన్నారు. అట్టి నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామని, అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారన్నారు. అ సమయంలో అ ఎఎస్ఐకు ఎలాంటి డాక్యుమెంట్లు, అనుమతులు లేవని తేల్చారని, అయినప్పటికీ అక్రమ కట్ట




డాలు కూల్చేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులను కలిసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. స్థలం తక్కువ ధరకు అమ్మాలని లేకపోతే కబ్జా చేస్తానని గతంలో అనేకసార్లు ఫోన్లో బెదిరించారని, అ వివరాలు అన్ని కాల్ రికార్డింగ్ ఉన్నాయని తెలిపారు. నన్ను ఏమి చేయలేరని, ఎక్కువగా మాట్లాడితే ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తానని బెదిరిస్తున్నాడని వాపోయారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా ఎస్‌పి, కలెక్టర్, డిఎస్‌పి, సిఐలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు అతనికి మద్దతు తెలపడం పట్ల మాకు న్యాయం జరగడం లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మా భూమిని కబ్జా చేసిన ఎఎస్ఐ ప్రభాకర్‌పై చట్టపరంగా చర్యలు తీసుకొని మాకు మా భూమి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

## గ్రామపంచాయితీ కార్మికుల రాస్తారోకో

నడిగూడెం, జూలై 17 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా సోమవారం మండల కేంద్రంలో ఎంపిడీవో కార్యాలయం ముందు జరుగుతున్న 12వ రోజు సమ్మెలో భాగంగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల ఎడల ప్రభుత్వ మొండి వైఖరిని విడనాడాలన్నారు. వెంటనే చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన కార్మికులందరినీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రూ. 19,500 వేతనం వెంటనే అందజేయాలన్నారు. రూ. 10 లక్షల ప్రమాద భీమా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్



చేశారు. ఈ రాస్తారోకోకు టిడిపి నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, కోదాడ నియోజకవర్గ టిడిపి నాయకులు సైదేశ్వరరావులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, వెంకన్న, సుభాని, మధుసూదన్, నాగభూషణం, వెంకన్న, వీరస్వామి, వెంకటమ్మ, గురవమ్మ, ఉపేంద్ర, సక్కుభాయి, కమలాకర్, అశోక్, శ్రీకాంత్, నరసింహరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నడిగూడెం, జూలై 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల స్థాయి సర్వసభ్య సమావేశం జరిగింది. నియోజకవర్గ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్లగొండ పార్ల మెంటరీ అధ్యక్షుడు బస్విరెడ్డి శేఖర్‌రెడ్డి రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ముత్తినేని సైదేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసి జరగబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. తెలుగుదేశం హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన విషయాన్ని ప్రజలకు తెలియ జేయాలన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి టిడిపి చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నారాయణ, కొల్లు నర్సయ్య, సాతులూరి గురవయ్య, గోపాల్‌రావు, శ్రీమన్నారాయణ తది తరులు




పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షుడిగా దొంతగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా వల్లపు నాగేశ్వర రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగులు, గుండు నాగేశ్వరరావు, గణేష్, థామస్, రఫీ, నర్సయ్య, సీతయ్య, వీరన్న, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ సిఐ రౌతు గోపి బదిలీ

– స్టేషన్ ఇంచార్జ్‌గా ఎస్ఐ సందీప్‌రెడ్డి

నల్లగొండటౌన్ జూలై 17 ప్రభాతవార్త : నల్లగొండ జిల్లాకేంద్రంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ రౌతు గోపిచంద్ (విఆర్)కి అటాచ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ అయ్యాయి. రౌతు గోపి నల్లగొండ వన్‌టౌన్ 29.1.22న సీఐగా బాధ్యతలు స్వీకరించి ఎన్నో కేసులను చాకచక్యంగా ఎదుర్కొని ఎన్నో కేసులను ఛేదించారు. బదిలీపై



వెళుతున్న సిఐకి వన్‌టౌన్ సిబ్బంది కన్నీటి పర్యమై పూలమాలవేసి శాలువాతో సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం సిబ్బందితో సిఐ గోపి మాట్లాడుతూ ..అంకితభావంతో కష్టపడి పని చేసిన వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని కేసుల విషయంలో ప్రజలను సమన్వయం చేసుకొని మంచి ఫలితాలను రాబట్టాలన్నారు. వన్‌టౌన్ సిఐగా వేరే అధికారిని నియమిం చే వరకు ప్రస్తుత స్టేషన్ ఇంచార్జ్‌గా ఎస్ఐ సందీప్‌రెడ్డి కొనసాగుతారని వెల్లడించారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

పాలకవీడు, జూలై 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద వాహనదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ లింగయ్య సోమవారం విలేకరులకు తెలిపారు. ఆదివారం రాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని కల్మెట్‌తండాకు చెందిన ధరావత్ నాగరాజు, బాణావత్ శివాజి, రమావత్ సైదా, బెట్టెతండాకు చెందిన మాలోతు శేఖర్, దామరచర్లకు చెందిన మహ్మద్ అఫ్రోజ్‌లు జాన్‌పహాడ్ దర్గా వద్ద రైల్వే ట్రాక్ సమీపంలో గత కొంత కాలంగా వాహనాలను అడ్డగించి వారి వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుండి రూ. 1500 నగదు, ఐదు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అనారోగ్యంతో ఆర్‌ఎంపి మృతి

మునగాల, జూలై 17 ప్రభాతవార్త

అనారోగ్యంతో గ్రామీణ వైద్యుడు(ఆర్‌ఎంపి) మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన లంజపల్లి వెంకటేశ్వర్లు(45) అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు బంధువులు, స్థానికులు తెలిపారు. ఆయన వృత్తిరీత్యా ఆర్‌ఎంపిగా పెన్‌పహాడ్ మండలం భక్తళాపురం గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్నారు. వైద్య వృత్తి లో అందరికీ అందుబాటులో ఉంటూ మంచి పేరు సాధించారు. వైద్య సేవలందిస్తున్న వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల గ్రామస్తులు కంటతడి పెట్టారు. స్వగ్రామమైన మునగాలలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల, భక్తళాపురం గ్రామస్తులు భారీ స ంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల రాస్తారోకో

మునగాల, జూలై 17 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది. సోమవారం మండల కేంద్రంలో ఎంపిడీవో కార్యాలయం ముందు జరుగుతున్న 12వ రోజు సమ్మెకు పలు రాజకీయ పార్టీలు, స్వచ్ఛంధ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల ఎడల ప్రభుత్వ మొండి వైఖరిని విడనాడాలన్నారు. వెంటనే చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన కార్మికులందరినీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రూ. 19,500 వేతనం వెంటనే అందజేయాలన్నారు. రూ. 10 లక్షల ప్రమాద భీమా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సిఎం కేసిఆర్ : ఎమ్మెల్యే

బీబీనగర్, జూలై 17 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కేసిఆర్ నిరంతరం పాటుదుతున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సిఎంఆర్‌ఎఫ్ పథకం నుంచి కొండమడుగు గ్రామానికి చెందిన పల్లెపాట మణికంఠకు మంజూరు అయిన రూ.48 వేలు, బండమీది బాలనర్సింహగౌడ్‌కు మంజూరు అయిన రూ.36 వేల చెక్కులను సోమవారం ఆయా కుటుంబాలకు ఎమ్మెల్యే పైళ్ల వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, పెంటబోయిన వేణు తదితరులున్నారు.

## బంగారు నంది పురస్కారం అందుకున్న రామచంద్ర శాస్త్రి

చౌటుప్పల్, జూలై 17 ప్రభాతవార్త




చౌటుప్పల్ మండలం కొయ్యలయగూడెంకు చెందిన మాచర్ల రామచంద్రం శాస్త్రి ఫాదర్ డే సందర్భంగా బంగారు నంది పురస్కారంకు అందుకున్నాడు. జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో దక్షిణ భారతదేశ స్థాయిలో ఫాదర్స్‌డే సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రామచంద్ర శాస్త్రికి అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. బ్రహ్మదేవ సంస్కార యాగ్నీక రత్న, జ్యోతిర్ శాస్త్ర పౌరోహిత సామ్రాట్ బిరుదులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రం శాస్త్రి మాట్లాడుతూ తాను సమాజ క్షేమం కోసం ఆధ్యాత్మిక, పౌరోహిత, శాస్త్ర విషయాల్లో నిర్వహించిన కార్యక్రమాలను పరిగణలోకి తీసుకుని నంది పురస్కారం అందించడం పట్ల వల్లూరి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దం నర్సింహ, జెల్లా వెంకటేశం, మాచర్ల కృష్ణ కొలను మధు తదితరులున్నారు.

# తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఏర్పాటుకు కృషి

కోదాడ రూరల్, జూలై 17 ప్రభాతవార్త



తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం కమిటీ ఏర్పాటుకు కోదాడ డివిజన్ గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తేజావత్ భావ్‌సింగ్ అధ్యక్ష తన సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ధారాసింగ్, జిల్లా అధ్యక్షుడు సోమని నాయక్, ప్రధాన కార్య దర్శి రవీందర్‌నాయక్‌లు మాట్లాడుతూ గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కా రానికి గిరిజన ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తమ సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో తెలంగాణ బంజారా ఎంప్లా యీస్ సేవా సంఘం ఆవిర్భావం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం డివిజన్ మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సేవాలాల్ జయంతిని పబ్లిక్ హాలిడేగా శీత్లా వ ండుగను ఆప్షనల్ హాలిడేగా ప్రక టించాలని, జనాభా ప్రాతిపదికన గిరిజనులకు రాజ్యాధికారం కల్పించాలని, గిరిజనులు అధికంగా ఉన్న జిల్లాలకు గిరిజనుల జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఉత్తమ పోలీస్ అధికారిగా సేవా పథకంకు ఎంపికైన స్పెషల్ బ్రాంచ్ ఎఎస్ఐ హనుమాన్ నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘునాయక్, సైదానాయక్, చత్రునాయక్, హాజీనాయక్, హనుమానాయక్, లచ్చిరాంనాయక్, పంతుల్య, రవినాయక్, రాజునాయక్, మోతీలాల్, రూప్లా, చందులాల్, రాములునాయక్, హుస్సేన్, రామ్‌సింగ్, బలరాంనాయక్, బాలాజి, మోహన్‌లాల్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## గడప గడపకు సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

కోదాడ రూరల్, జూలై 17 ప్రభాతవార్త

గడప గడపకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన సాగుతుందని ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు పేర్కొ న్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో వార్డు ఇంచార్జిల సమా వేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గడప గడపకు సంక్షేమ కార్యక్రమంలో భాగంగా సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు గీత, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాకు మాను కోటిరెడ్డి, చింతా అనంతరామిరెడ్డి, భిక్షం, శేషు, సత్య నారాయణరెడ్డి, వార్డు ఇంచార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి

కోదాడ టౌన్, జూలై 17 ప్రభాతవార్త



దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్య మంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళలకు పెద్దపీట వేస్తు న్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఆకుల లలిత అన్నారు. సోమ వారం పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో కౌన్సిలర్ కల్లూరి పద్మజ సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా దుర్గాభాయి మహిళా శిశు వికాస కేంద్రం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 50 మంది మహిళలు(టైలరింగ్‌లో 25, బ్యూటిషియన్‌లో 25)కు సర్టిఫికెట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మహిళల ఆరోగ్యం, భద్రత, విద్య, సంక్షేమం కోసం రాష్ట్రంలో చేపట్టిన చర్యలు దేశంలో మరెక్కడా లేవన్నారు. జనాభాలో సగం ఉన్న మహిళలకు పురుషులతో సమా నంగా అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. మహిళలు ఇంటి వద్ద ఉండి ఆదాయం పెంచుకుని కుటుంబ పోషణకు ఆసరాగా ఉండేం దుకు అనేక కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు వారికి కుట్టు మిషన్లు అంద జేస్తామన్నారు. మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంభన సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ కల్లూరి పద్మజ, అనిత, సుధారాణి, చందు నాగేశ్వరరావు, కోట మధు, కట్టెబోయిన జ్యోతి, మామిడి రామారావు, ఖదీర్‌పాషా, గుండెల సూర్యనారాయణ, ఖాజామొహినుద్దీన్, మదార్, మైసా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం పంపిణీ

కోదాడ రూరల్, జూలై 17 ప్రభాతవార్త



కొమరబండ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం కందిబండ గోపయ్య 7వ వర్ధంతి సందర్భంగా భార్య పుష్పవతి, కుమార్తె నాగెళ్ల అమృత, అల్లుడు కిరణ్‌కుమార్, మనవడు అథర్వ్ ఆర్థిక సహకారంతో పట్టణంలోని బస్టాండ్ వద్ద గల యాచకులకు, శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగ కేంద్రంలో పిల్లలకు అల్పాహారం, బస్టాండ్ వద్ద యాచకులు, పాదచారులకు అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కొమరబండ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు బుస్సా శ్వేత, అనిల్‌కుమార్, మాజీ ఎంపిపి ఒరుగంటి పాండు, నాగరోహిత్, పయిడిమర్రి సతీష్, చల్లా శ్రీనివాసరావు, భార్గవి, జస్విత, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

అనంతగిరి, జూలై 17 ప్రభాతవార్త



పార్టీ బలోపేతానికి కార్యకర్తలు శాయశక్తులా కృషి చేసి రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ పేర్కొన్నారు. మండల పరిధి లోని బొజ్జగూడెం తండా గ్రామశాఖ బిఆర్ఎస్ సమావేశాన్ని సోమ వారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేయాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. గ్రామంలో ప్రతి వార్డుకు ముగ్గురు ఇంచార్జిలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బాణావతు వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు భూక్యా రవి, భూక్యా కోటేశ్వరరావు, గుగులోతు రవి, గుగులోతు వాసు, నరేష్, దారావత్ రాహుల్, వెంకటేష్, సూర్య, సుబ్బారావు, సర్దార్, లింగా, ఉదయ్‌కుమార్, రవీందర్, తులసీరామ్, కోటేశ్వరరావు, భిక్షం, మాండన్ శంకర్, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలి

కోదాడ టౌన్, జూలై 17 ప్రభాతవార్త



గత 12 రోజులుగా తమ న్యాయమైన సమస్యలు పరిష్క రించాలని సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడ నాడాలని కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కోట గోపి అన్నారు. కోదాడ ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు 12వ రోజు కెవిపిఎస్ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో పారి శుధ్యం, వాటర్, విద్యుత్ వంటి పనులు చేస్తూ గ్రామాలను అందంగా తీర్చి దిద్దుతున్న కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ కార్మికులపై తీవ్ర పనిభారం పడుతున్న జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ పంగు రాధాకృష్ణ, లింగయ్య, ముత్తయ్య, కార్మికులు పిడమర్తి సైదులు, నరేష్, సుశీల, లక్ష్మి, కుమారి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, జూలై 17 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణానికి చెందిన పంతంగి శివశంకర్(34) ఆదివారం రాత్రి ఎస్.లింగోటం గ్రామ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. మృతుడు చౌటుప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటుగా విధులు నిర్వహిస్తున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. కాగా శివశంకర్ మృతి పట్ల పట్టణ వాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ వందలాది మంది కన్నీటి వీడ్కోలు మధ్య సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా శివశంకర్ కుటుంబానికి మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్‌కుమార్ తనవంతుగా రూ.20 వేలను అందజేశారు.

## పంచాయితీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

అనంతగిరి, జూలై 17 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది. సోమవారం సమ్మె శిబిరాన్ని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు సందర్శించి సంఘీ భావం తెలిపారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యను ప్రభుత్వం పరిష్క రించాలన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సమ్మెలో భాగంగా సోమవారం ఖానాపురం లో గ్రామపంచాయితీ కార్మికులు భిక్షాటన కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# స్వప్న పార్థివ దేహానికి నివాళులర్పించిన జానారెడ్డి

*నాగార్జునసాగర్, జులై 17, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులు జంగయ్య అన్న కోడలు స్వప్న అకాల మరణం చెందడంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు సోమవారం కుందూరు జానారెడ్డి స్వప్న పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటానని కుటుంబాన్ని ఆదుకుంటానన్నారు.

# ఐఐటి సాధించిన రమావత్ శివాజీకి ఆర్థిక సహాయం

*పెద్దవూర, జూలై 17 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పొట్టేవానితండా గ్రామంలోని ఐఐటి నీట్‌లో ఆల్ఇండియా 196వ ర్యాంక్ సాధించిన రమావత్ శివాజీకి పై చదువుల కోసం ఇబ్బందిపడుతున్న వారి కుటుంబానికి అండగా టీచర్ రమావత్ రవి నాయక్ రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పొట్టే వానితండా ఉపసర్పంచ్ విజయదస్రునాయక్, రమావత్ వినోద్‌నాయక్, రమేష్, శ్రవణ్, రాజునాయక్, అశోక్‌నాయక్ పలువురు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ కొత్త వెంతెన పై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

*నాగార్జునసాగర్, జులై 17, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీకి చెందిన నాగార్జున రెడ్డి వయస్సు 50 సంవత్సరాలు మనస్తాపంతో సోమ వారము కొత్త వంతెన మీద నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీ సులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతునికి భార్య కుమారుడు కూతురు ఉన్నట్లు సమాచారం. మృతుడు డ్రైవర్‌గా పనిచేస్తాడని స్థానికులు తెలిపారు. కృష్ణానది నుండి మృతదేహాన్ని స్థానిక పోలీసులు బయటకు తీసి నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రికి తర లించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్ప గించారు. నాగార్జునరెడ్డి మృతితో కాలనీలో విషాదఛాయాలు అలుము కున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మురుగునీటికి అడ్డంగా వేసిన మట్టిని తొలగించాలి

*బీబీనగర్, జూలై 17 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో మురుగునీటి నిల్వ లను సత్వరం పరిష్క రించాలని ఆ కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీ నుంచి మురుగునీరు బయటకు వెళ్లే మార్గంలో ఓ వెంచర్ యాజ మాన్యం తమ ఇష్టానుసారంగా వ్యవహారించి రోడ్డుపై మట్టిని పోయడంతో మురుగునీరు రోడ్డు పక్కన నిల్చి నివాసాల్లోకి వచ్చాయని, దీంతో కాలనీ వాసులకు విష జ్వరాలు, దోమల వ్యాప్తి చెంది తీవ్రంగా దెబ్బతింటున్నారని, సత్వరం మురుగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# గిరిజనుల అభివృద్ధే ధ్యేయంగా నావంతు కృషి చేస్తా

## -బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*పెద్దవూర, జూలై 17 ప్రభాతవార్త:*



మండలంలోని జయరాంతండా, కోమటికుంటతండా, బాసోనిబావితండా, ఎర్రకుంటతండా, ఉట్లపల్లి, గేమ్యానాయక్‌తండా, పులిచర్ల, సంగారం, పిన్నవూర, పోతునూరు, ఎనేమీదిగూడెం గ్రామాల్లోని 50మంది నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేశారు. బుసిరెడ్డి గ్రామాల్లోని వారి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి ఆస రాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ముమ్మందు కూడా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వ హిసు_్తన్నట్లు తెలిపారు. ఈ కార ్యక్రమంలో తిరుమలగిరి మండల వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర మండల ఎంపిటిసిల ఫోరం అధ్య క్షుడు పులిమాల కృష్ణారావు, నిడమనూరు మండల మాజీ ఎంపిపి, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షుడు అంకితి వెంకటరమణ, పెద్దవూర మండల సర్పంచ్‌లు నడ్డి లింగయ్య, చీనా నాయక్, శంకర్‌నాయక్, నరేష్, తుమ్మ శ్రీను, దుర్గమ్మ, మేగ అనితాశ్యాంరెడ్డి, నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కొరివేనిగూడెం సర్పంచ్ వెంకట్‌రెడ్డి, పోతునూరు ఎంపిటిసి లక్ష్మమ్మవెంకటయ్య, ఉట్లపల్లి రమావత్ శాంతిశంకర్‌నాయక్, పెద్దవూర ఉపసర్పంచ్ ప్రదీప్‌రెడ్డి, శ్రీను, రాజ, చిరంజీవి, జనార్ధన్‌రావు, లక్ష్మమ్మ, పెద్దవూర మండల పులిచర్ల గ్రామ వార్డు మెంబర్స్, పెద్దవూర బిఆర్ఎస్ నాయకులు రవినాయక్, బిఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రవి, పెద్దవూర మండల బిసియూత్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, తిరుమలనాథ చైర్మన్ బుర్రి రాంరెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, బుసిరెడ్డి మట్టారెడ్డి, జయంత్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, పాల్తీతండా బాణావత్ శ్రీను, పొట్టేవానితండా వినోద్‌కుమార్‌నాయక్, కోటేష్, రమేష్‌చారి, బ్రహ్మం, రామకృష్ణరెడ్డి, నితిన్, తేరా అఖిల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, అబ్దుల్‌కరీం, వెంకటేశ్వర్లుయాదవ్, గంగయ్య, ముసా_్తఫా, భవాని, రెస్టారెంట్ సైదాచారి, మండల ఎగ్జిక్యూటీవ్స్ రాయనబోయిన చిరంజీవి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో కేసీఅర్ దిష్టిబొమ్మ దగ్ధం

*హాలియా, ప్రభాతవార్త. జూలై 17:*



అనుముల గ్రామంలో అనుముల వాగు నుంచి బీఅర్ఎస్ నాయకులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నిరసనగా కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అధ్యక్ష తన సోమవారం హాలియా మున్సి పాలిటీలోని ప్రధాన సెంటర్‌లో భారీగా ధర్నా నిర్వహించి కేసీఅర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా పలువరురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ పంట పొలాల్లో ఇసుక తరలించవద్దని, పంట పొలాలకు నీరు అందక వాగు ఎండిపోతుందని పలుమార్లు అధికారులకు తెలియజేసినా కూడా బీఅర్ఎస్ నాయకులకు సపోర్ట్ చేస్తూ ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు చాగంటిరెడ్డి, శాగం పెద్దిరెడిన, శికుందూరు రాజేందర్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, జటావత్ పాండు నాయక్, మజార్, రంగమ్మ, మట్టారెడ్డి, కాంసాని చంద్ర శేఖర్, పగడాల నాగరాజు, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి శ్రీనివాస్, రిక్కల సుధాకర్‌రెడ్డి, కోట నాగిరెడ్డి, నర్సిరెడ్డి, మునినాయక్, భానుచందర్, నకిరేకంటి సైదులు, అమరేందర్‌రెడ్డి, సాజిద్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, సింగారపు నాగేష్, రంజిత్, రవి, అజ్జు, వంసత్‌కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణించి మా సమస్యలను పరిష్కరించు తల్లి

*నూతనకల్ 17 ప్రభాతవార్త*

కరుణించి మా సమస్యలను పరిష్కరించు తల్లి అని సోమవారం గ్రామ పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో దండు మైసమ్మ తల్లిని వేడుకున్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ మండల అధ్యక్షుడు నకరికంటి సాంబయ్య మాట్లాడుతూ కెసిఆర్ తన పాలన ముందుకు సాగడానికి యజ్ఞాలు, యాగాలు చేశారని కెసిఆర్ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను పట్టించుకోక పోవడంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గత 12 రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకోకపోవడంతో ఏ దిక్కు లేని వారికి దేవుడే దిక్కు అనే విధంగా కార్మికులు నమ్మి కెసిఆర్ ప్రభుత్వంను కరుణించే విధంగా చూడాలని నూతనకల్ మండల గ్రామపంచాయతీ కార్మికులు దండు మైస్మ తల్లి గుడి చుట్టూ తిరుగుతూ దండాలు పెట్టి కొబ్బరి కాయలు కొట్టి వేడు కున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ మాపై కరుణించే విధంగా దండు మైసమ్మ తల్లి చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లను వెట్టిచాకిరి చేయించు కుంటూ అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని కనీస వేతనాల చట్టంను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల ఉద్యోగాలకు భద్రత లేదని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేదని ప్రమాద భీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి మండల నాయ కులు హరిబాబు, సందీప్, వెంకన్న, అచ్చిరెడ్డి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరిక : ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. జూలై 17:*



ముఖ్యమంత్రి కేసీఅర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమ నూరు మండలం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఅర్ ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వా నించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజక వర్గంలో ప్రతి ఒక్క ఇంటికి అందుతున్నటువంటి అనేక రకాల సంక్షేమ పథఖాలు, అభివృద్ధికి అకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో దోరేపల్లి వెంకటేశ్వర్లు, దోరేపల్లి అంజయ్య, చెట్టిపల్లి రమేష్ చేరగా కార్యక్రమంలో తిరుమలగిరి అద్యక్షులు పిడిగం నాగయ్య, పెద్దిరాజు, బూడిద హరికృష్ణ, సలీం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

*చిట్యాల రూరల్, జూలై 17 ప్రభాతవార్త*

గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగంపై గ్రామపంచాయితీలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో ఎక్కడ చూసినా వాడి పడేసిన ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు, సీసాలు, వ్యర్థాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రజలు మురుగు కాలువల్లో పడేస్తుండడంతో గ్రామపంచాయితీలకు పెద్ద సమ స్యగా మారుతుంది. ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో గ్రామాల్లోని మురుగు కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి పోతున్నాయి. గ్రామపంచాయితీల్లోని కాలువల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను సకాలంలో తొలగించకపోవడం వలన మురుగు నిలిచి దుర్గంధం వ్యాపిస్తుందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని జాతీయ రహదారి పక్కన గల సర్వీస్ రోడ్డులో గల మురుగు కాలువలో గత 10 రోజులుగా చెత్త చెదా రం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో సమీపంలోని కాలనీ వాసులు ఈగలు, దోమలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ మురుగు కాలువలో పేరుకుపోయిన ప్లాస్టిక్, సీసాలను, వ్యర్థాలను వెంటనే తొలగించి మురుగు కాలువలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను కాలనీవాసులు కోరుతున్నారు. ఈ విషయంపై సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహను ప్రభాతవార్త చరవాణిలో సంప్రదించగా ఇటీవల



రెండు, మూడు రోజులకొకసారి కాలకవలను శుభ్రం చేసేవారన్నారు. 10 రోజులుగా పంచాయితీ కార్మికులు సమ్మెలో ఉండడంతో మురుగు ఎక్కువగా నిలిచిపోయింది. రెండు రోజుల్లో కాలువను శు భ్రం చేయిస్తానని తెలిపారు.

## రామలింగేశ్వరస్వామి గుట్టపై అమావాస్య పూజలు

*చిట్యాల రూరల్, జూలై 17 ప్రభాతవార్త*

కలియుగాబ్ది 5125 శాలివాహన శకం 1945 ఉత్తర - దక్షిణాయణం గ్రీష్మ రుతువు శుభకృత్ నాయక సంవత్సరం ఆషాడ మాసం బహుళ అమావాస్యను పురస్కరించుకుని సోమవారం చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర గుట్టపైన దేవాలయ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు రాగిచేడు జయంత్‌కుమార్ ఆలయంలోని రామలింగేశ్వరస్వామికి అభిషేకం, ప్రతే ్యక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయ కులతో పాటు సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లోని పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ అర్చకులు వారికి స్వామి వారి వేద ఆశీర్వచనాలు అంద



జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు అనుముల నాగభూషణం చారి, బుస్సు యాదయ్య, నాయకులు అనంతుల నర్సింహ, చెరుకు వెంకటేష్, నమ్ముల నరేందర్, రమేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలి

*చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త*



తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 12 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడిలో గ్రామ పంచాయితీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కరోనా కష్టకాల సమయంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రజలకు సేవ చేసిన కార్మి కులను దేశ ప్రధాని కాళ్లు కడిగి నీళ్లు చల్లుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతటి సేవాగుణం గల కారి ్మకులను ప్రభుత్వం చిన్న చూపు చూడ డం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వలిగొండ లింగమ్మ, మహంకాళి బాలమ్మ, మల్లమ్మ, యాదయ్య, భిక్షం, గణేష్, రాములు, యాదయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి:వస్కుల కృష్ణయ్య

*పెద్దఅడిశర్లపల్లి,జూలై 17,ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జీ వస్కుల కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,సోమవారం నాడు గ్రామ పంచాయతీ కార్మికులకు సమ్మెకు మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ 12 రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గం అన్నారు, గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరియాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సీత సీతరాములు,చింతకాయల సైదయ్య ముదిరాజ్,డక్నానాయక్,జీడయ్య,తదితరులు పాల్గన్నారు.

## నిత్యావసర సరుకులు అందజేత

*చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని 9వ వార్డులో బ్రెయిన్ స్ట్రోక్‌తో భాదపడుతున్న సామ పద్మమ్మ ప్రమాదవశాత్తు కాల్ పెరిగిన చికిత్స పొందుతున్న ఎండి యాకూబ్ భీలకు చిట్యాల సత్యసాయి సేవా సంస్థ భజన మండలి వారు నిత్యావసర సరుకులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్ త్తయ్య, భజన మండలి సభ్యులు మేడిశెట్టి ఝాన్సీ, జ్యోతి, మేడిశెట్టి అంజయ్యలు పాల్గొన్నారు.

# నల్లగొండ వార్త

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: మహమూద్ ఫయాజ్

*కొండమల్లేపల్లి, జూలై 17 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డ్రీమ్ హోమ్ డిజైనర్ సివిల్ ఇంజినీర్ మహ్మద్ ఫయాజ్ అన్నారు. గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన నిర వధిక సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. కొండమల్లేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సోమవారం నాడు సందర్శించారు. ఈసందర్భంగా మహ్మద్ ఫయాజ్ మాట్లా డుతూ 12రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమైందన్నారు. చర్చలకు ఆహ్వానించి డిమాండ్లు పరిష్కరించాలి కానీ ప్రభుత్వం మొండిగా వ్యవహరి స్తోందని అన్నారు. కనీస వేతనాలు, చట్టబద్ధ హకు ్కలు, పనిభద్రత వంటి న్యాయ మైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని గ్రామ పంచాయితీ కార్మి కులన పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు పిఆర్‌సి ప్రకారం రూ.19వేలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకుండా కార్మికులను రెచ్చగొట్టే విధంగా అధికారులు ప్రవర్తించడం సరైన పద్ధతికాదని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యజ్ఞ నారాయణ, కోట్ల సతీస్, ప్రవీణ్, లక్ష్మణ్, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర

**కేతేపల్లి జులై 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటి సభ్యులు ఆయా జిల్లాల ఇంచార్జిలతో రైతు భరోసా యాత్ర పేరుతో రైతులను సంఘటితం చేస్తూ రైతులకు 24/7 గంటల ఉచిత విద్యుత్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, మరియు రైతు భీమా వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ మొదలగు కాంగ్రెస్ పథకాలను రైతులకు తెలియజేస్తూ రైతులను సంఘటిత పరుస్తూ ఆయా జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తూ తేది 19.07.2023 నుండి అదిలాబాద్ జిల్లాతో ప్రారంభిస్తూ రాష్ట్ర మొత్తం అన్ని జిల్లాలను తిరుగుతూ సంఘటిత పరుస్తూ ఆయా జిల్లాల కమిటి సభ్యులు మండల కమిటి సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తూ కిసాన్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్ర మొత్తం పర్యటిస్తున్నాం ఇట్టి కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డానియల్ గట్టయ్య, శ్రీను, మొదలగువారు పాల్గొంటున్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి

**బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**

**కేతేపల్లి జులై 17, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ వెతనాలు ఉద్యోగ,పర్మినెంట్ చేసి పెంచాలని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేతేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యాభైవేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిసి యన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్‌కలెక్టర్‌లు వివిధ కేటగిరిలో పనిచేస్తున్నా పనికి తగ్గ వేతనాలు రావడం లేదన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు నిర్వహించాలని కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానాన్ని అమలుచేస్తుంది. గ్రామంలో చెత్త చెదారం, జంతు కలేభరాలు, కుళ్ళిపోయిన శవాలను తొల గిస్తూ మురికికాల్వలను వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికు లందరికి కనీస వేతనం రూ. 19,500లు



ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మింనెంట్ చేసి, ఆరోగ్య భద్రత కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అఆన్నారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, సునీత, వంటపాక సుదర్శన్, సూరారపు నవీన్, వంటెపాక శివ, రాజు, పారిశుద్ధ్య కార్మికులు సైదులు, తానేష్, కేశవులు, దిలీప్, గుర్వమ్మ, నరేందర్, జానయ్య, వెంకటేష్, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రవాణాను అరికట్టాలి

నాగారం 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుండి జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రాజెక్టుల పేరుతో బిఆర్ఎస్ నాయకులు పేరబోయినగూడెం బిక్కేరు వాగు నుంచి రోజుకు 300 లారీలలో అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రైవేటుగా హైదరాబాదులో వేల రూపాయలకు అమ్ముకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని అన్నారు. తిరుమలగిరిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇచ్చిన దళిత బంధు పథకంలో 100 కోట్లు చేతులు మారాయని అధికార పార్టీ నాయకులు లబ్ధిదారుల నుంచి 40 శాతం కమిషన్లు తీసుకోవడంతో లబ్ధిదారులకు ఆరు లక్షలు కూడా అందలేదని ఆరోపించారు. దాన్యం కొనుగోలు విషయంలో రైతులు కాని వారి పేర్లు నమోదు చేసి నకిలీ ట్రక్ షీట్లు సృష్టించి అధికారుల అండతో బిఆర్ఎస్ నాయకులు, మిల్లర్లు 20 కోట్ల అవినీతికి పాల్పడ్డారని



అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతుందని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు గమనించి వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఆనయతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కండె అంజయ్య, పంజాల ప్రభాకర్, కుమార్, శ్రీనివాస్, సాయికుమార్, నరేష్, రాజు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

నాగారం 17 ప్రభాతవార్త


ప్రైవేట్ స్కూలు బస్సులు గ్రామానికి రాకుండా అడ్డుకుందామని ఈటూరు గ్రామ ప్రభుత్వ బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందని ఈటూరు గ్రామ వాసి టెక్నో డీడ్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మెన్ వంగూరి దామోదర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో దామోదర్ మాట్లా డుతూ పిల్లల తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించారని తెలియ జేశారు. ఈటూరు గ్రామం నుండి ప్రైవేట్ స్కూల్స్‌కి పంపుతున్న పిల్లల తల్లిదండ్రలను కలిసి ప్రైవేట్ స్కూల్స్ చేస్తున్న విచ్చలవిడి దందాను విద్య వ్యాపా రాన్ని గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించామన్నారు. గ్రామంలో ఉన్న ప్రభుత్వ బడికి గ్రామ పిల్లలను పంపించకుండా ప్రైవేట్ బడులకు పంపటం వల్ల పిల్లల మనస్తత్వం కూడా వ్యాపారం చేసే లాగా ఉంటుందని విలువలు నేర్పకుండా కేవలం ప్రతిది పైసలకు ముడిపెట్టి ఒక వస్తువు లాగా విద్యార్థులు తయారవుతారని విలువలతో కూడిన విద్యా కేవలం ప్రభుత్వ బడిలోనే సాధ్యం కాబట్టి ఈటూరు గ్రామస్తులంతా తమ పిల్లలను ఊరిలోని ఉన్న ప్రభుత్వ బడిలోనే పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరాల సరిత యాదగిరి, హైస్కూల్ ఇన్‌చార్జి



ప్రభాకర్, ఎస్ఎంసి చైర్మెన్ ఎల్లచారి, కవి గాయకులు పేరాల యాదగిరి, ప్రతిభ యూత్ అధ్యక్షులు పరుశరాములు, యువజన సంఘాల నాయకులు కుమార్, సందీప్, సురేష్, రాజు, అవిలమల్లు, కళ్యాణ్, దిలీప్, అంజయ్య, అబ్బాస్, గోపి, అవిలయ్య, దయానంద్, అంజయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

నిడమనూరు, జూలై 17 ప్రభాతవార్త



మండల పరిధిలోని రేగులగడ్డ, నారమ్మగూడెం గ్రామాల్లో సోమవారం అధికార బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్‌ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పోరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వేముల రవీందర్‌రెడ్డి, మాధవరెడ్డి, ఎక్కటారి శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లతీఫ్‌సాహెబ్, మలిగిరెడ్డి మహేందర్‌రెడ్డి, మునగాల సైదిరెడ్డి, నరేందర్‌రెడ్డి, పెద్ద నాగిరెడ్డిలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకటరెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నాంపల్లి, జూలై 17 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులు, కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల ఎడల ప్రభుత్వ మొండి వైఖరిని విడ నాడాలన్నారు. వెంటనే చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయితీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన కార్మికులందరినీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రూ. 19,500 వేతనం వెంటనే అందజేయాలన్నారు. రూ. 10 లక్షల ప్రమాద భీమా, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, వెంకటయ్య, హరికృష్ణ, జైపాల్‌రెడ్డి, లక్ష్మయ్య, ఎల్లయ్య, యాదగిరి, సులోచన, ఈశ్వరమ్మ, అరుణ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి,17జూలై,ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్మేడు స్టేజి వద్ద ప్రశాంతపురి తండ గ్రామానికి చెందిన కేతావత్ అలేఖ్య-పాండు నాయక్ కుమారుడు సాత్విక్ మొదటి పుట్టినరోజు సందర్భంగా సోమవారం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రశాంతపురి తండ సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ నాయక్, ఎంపిటిసి కుంభం శ్వేతశ్రీశైలంగౌడ్,బిసి సెల్ అధ్యక్షులు అందేకార్ అశోక్, మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా,బిఆర్ఎస్ నాయకులు నాదిరి రమేష్, రాటకొండ నరేంద్రప్రసాద్, కేతావత్ శ్రీను నాయక్, ముద్దం కృష్ణయ్య, సిమర్ల శ్రీనుయాదవ్, బాలాజి నాయక్, రాములు,తదితరులు ఉన్నారు.




## గ్రామపంచాయతి కార్మికులకు వేతనాలు పెంచాలి

నకిరేకల్, జూలై 17 ప్రభాతవార్త :



గ్రామపంచాయతి కార్మికులకు వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య డిమాండ్ చేశారు. నకిరేకల్‌లో గ్రామపంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతి కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలన్నారు. అనంతరం అనార్యోంతో అస్వస్థతకు గురైన బిజెపి సీనియర్ నాయకుడు గద్దం అంజయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైల నర్సింహ్మా, పల్స శ్రీనుగౌడ్, జిల్లా దాకయ్య, చెరుకు రోశయ్య, పాలడుగు నగేష్, మైల శ్రీనివాస్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు, పెండెం చంద్రమోహన్, నడికుడి నవీన్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

నకిరేకల్, జూలై 17 ప్రభాతవార్త :



నకిరేకల్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి సహకారంతో సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, జోన్ చైర్మన్ రావిరాల అశోక్, ఉపాధ్యక్షుడు రేపాల సతీష్, కార్యదర్శి అండెం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరకాంతం నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి : కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్

నకిరేకల్, జూలై 17 ప్రభాతవార్త :



దేవాలయాల నిర్మాణాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణంకు రూ.10116లను సోమవారం ఆయన విరాళం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్యశ్రీనివాస్, నాయకులు సందినేని వెంకటేశ్వర్లు, కందికంటి జానయ్య, కందికంటి వెంకన్న, అంజయ్య, వెంకన్న, ప్రభాకర్, రాజశేఖర్, వెంకన్న,జానయ్య, యూసుఫ్, మజీద్, సతీష్ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ విషయంలో అసలు స్వరూపాన్ని బయిటపెట్టిన కాంగ్రెస్

**కాంగ్రెస్ కరెంటు కుట్రలపై ప్రతి గ్రామంలో చర్చ జరపాలి**

**కాంగ్రెస్ మద్ధతు ఇస్తే ఉచిత విద్యుత్ రద్దే**

**దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర నాయక్**

**కొండమల్లేపల్లి, జులై 17 ప్రభాతవార్త :** రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ విషయంలో కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బయిటపెట్టుకున్నదని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రనాయక్ అన్నారు. సోమవారం మూడు పండటలు బిఆర్ఎస్ నినాదం-మూడు గంటు కరెంటు కాంగ్రెస్ విధానంపై కొండమల్లేపల్లి మండలం కోల్మంతల్ పహాడ్ గ్రామ రైతు వేదిక భవనంలో జరిగిన రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఉన్న 95శాతం మంది రైతన్నలకు మూడు గంటల విద్యుత్ సరఫరా చాలు అంటూ..ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ప్రజల్లోకి విస్తృతంగీ తీసుకెళ్లాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి మద్ధతు ఇస్తే ఉచిత విద్యుత్ రద్దు చేస్తుందన్న మాటను ప్రజా బాహుళ్యలోకి మరింతగా తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ మూడు పంటు కావాలా..కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు కావాలా అన్న నినాదంతో కదం తొక్కాలని దిశా నిర్ధేశం చేశారు. ఇప్పుడిప్పుడే బాగుపడుతున్న తెలంగాణ రైతన్న బతుకుతో చీకట్లు నింపే కాంగ్రెస్ పార్టీ మూడు గంటల కరెంటు చాలు అన్న వాదన ప్రతి గ్రామంలో, ప్రతి రైతు ఇంట్లో చర్చ జరగాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. ఒకవైపు రాష్ట్రంలో ఉన్న 70లక్షల మంది రైతన్నల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చేందుకు రైతు సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎంతగానో పాటుపడుతుందని ఆయన తెలిపారు. రైతుల పట్ల వ్యవసాయరంగం పట్ల తనుకున్న గుడ్డి వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ అనుచితమంటూ ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చంద్రబాబు నాయుడు శిష్యుడేనని, అందుకే చంద్రబాబు రైతు, వ్యవసాయ వ్యతిరేక ఆలోచన విధానంతోనే ఉచిత విద్యుత్‌పైన అడ్డగోలుగా మాట్లాడారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉచిత విద్యుత్ వద్దు అంటూ కేవలం మూడు గంటల విద్యుత్ చాలు అంటూ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని అందుకే తెలంగాణ రైతన్నలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా స్పందించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మద్ధతు ఇస్తే ఉచిత విద్యుత్ రద్దవుతుందని ఆయన తెలిపారు. ఒక ఎకరానికి ఒక గంట విద్యుత్ సరిపోతుందంటూ, 24గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాం గ్రెస్ పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రైతాంగాన్ని అవమానించడమే అని, అందుకే కాంగ్రెస్ పార్టీ వెంటనే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కటిక చీకట్ల కాంగ్రెస్ పార్టీ కావాలా..రైతుల జీవితాల్లో కరెంటు వెలుగులు నింపిన బిఆర్ఎస్ కావాలా తెలుసుకోవాలని రైతులను కోరారు. కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండి..రైతుల కంట కన్నీరు కారింది. తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక అన్నదాతల గుండెలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోని కరెంటు కష్టాలను అంత తొందరగా ఎలా మర్చిపోతామని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు



కష్టాలు శాశ్వతంగా చరమగీతం పాడాలని కెసిఆర్ ఉద్యమ జెండాను ఎత్తుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగురంగాన్ని సంక్షోభం నుంచి బయిటపడేయాలని సాగునీటి రంగానికి అధిక ప్రాధ్యానత ఇచ్చి ఎన్నో విప్లవాత్మక పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. 9ఏళ్లలోనే నాలుగున్న లక్షల కోట్లను ఖర్చుచేసి సరికొత్త రికార్డు సృష్టించారని వెల్లడించారు. రైతును అవమానించేలా అహంకారంతో మాట్లాడిన రేవంత్‌రెడ్డి ముక్కునేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉచిత కరెంటు వద్దన్న కాంగ్రెస్ లీడర్లను ఊరిపొలిమేరల దాకా ఉరికించాలని పిలుపునిచ్చారు. రైతు బంధు సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్; బిఆర్ఎస్ ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు నేనావత్ రాంబాబు నాయక్, పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, మాడ్గుల యాదగిరి, నేనావత్ బలరాం, రమావత్ రాములు, రమావత్ లాలూ నాయక్, రమావత్ డిపల్ల, రమావత్ శ్రీను, రమావత్ మధునాయక్, మత్స్యశాఖ మాజీ ఛైర్మన్ నేనావత్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మేలు చేయడం వ్యవసాయం అభివృద్ధి చేయడం ప్రధాన ఆశయం

**- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**మేళ్ళచెరువు జూలై 17 ప్రభాతవార్త :** మండలంలోని రేవూరు గ్రామంలో గల రైతువేదిక ప్రాంగణంలో సోమవారం జరిగిన భారీ రైతుల సభలో హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతు కుటుంబానికి మేలు చేయడం, వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం. రాష్ట్ర ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రధాన ఆశయమని, రైతు కుటుంబాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయటంకోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రైతుబంధు, రైతు ఇన్సూరెన్స్, ధరణి పథకం, వివిధ రకాల సబ్సిడీలు, పంట గిట్టుబాటు ధరలు, ధాన్యం ఖరీదు కేంద్రాలు, రైతువేదికల నిర్మాణములు, ఇంకా ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి, రైతులకు అందజేస్తున్న పథకాల గురించి సుదీర్ఘంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి తప్పుడు విధానాలను తీవ్రంగా దుయ్యబట్టారు. కెసిఆర్ పాలనలో నిరంతరం ప్రతిరోజు 24గంటల విద్యుత్ సరఫరా, ఉచిత విద్యుత్ గురించి వివరించారు. కాంగ్రెస్, బిజెపి రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని వివరించారు. భారీ స్థాయిలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తదుపరి నూతన పశువైద్యశాల భవనమునకు శంకుస్థాపన, భూమిపూజల కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్య క్రమాలలో మండల శాఖ అధ్యక్షులు సూరిశెట్టి బసవయ్య, సర్పంచ్ తుమ్మల అన్నపూర్ణ నారాయణ, భారీ సంఖ్యలో రైతులు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**-మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన**

**-పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్**

**పెద్దఅడిశర్లపల్లి,జూలై 17,ప్రభాతవార్త :** ప్రైమేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీందర్‌కుమార్ అన్నారు.సోమవారం నాడు మండలంలోని గుడిపల్లి గ్రామంలోని మన ఊరు-మన బడి మొదటి విడత కార్య క్రమం కింద గుడిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ,62.10లక్షల,ఉన్నత పాఠశాలలో73.23 లక్షలతో చేపట్టనున్న పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలను అన్నిరంగాలల్లో అభివృద్ధి చేసేయందుకు తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.మన ఊరు-మన బడి క్రింద ప్రభుత్వ పాఠశాలలను ప్రైమేట్ పాఠశాలలు మాదిరిగా తీర్చిదిద్దుతామని అయన అన్నారు.మూడు సంవత్సరాల్లో ప్రతి పాఠశాలను బాగు చేయాలన్నదే తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల



సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు, తెలంగాణలో ఏ రాష్ట్రంలో లేని పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి,మార్కెట్ కమిటి సభ్యులు ఎర్ర యాదగిరి, ఎంపిడివో మోహన్‌రెడ్డి,ఎంఈవో తరి రాములు,బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి తోటకూరి పరమేష్,బీసీసెల్ మండల అద్యక్షులు బోడ్డుపల్లి మహేందర్,మండల నాయకులు బోయ సుదాకర్‌రెడ్డి,రంగారెడ్డి,నిరంజన్, బోడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.న్నారు.

## టి కాంగ్రెస్ ప్రచార కమిటి కార్యనిర్వాహక సభ్యులుగా జూలూరు ధనలక్ష్మి



**దేవరకొండ,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటి కార్య నిర్వాహక సభ్యులుగా దేవరకొండ మండలం తాటికోల్ గ్రామ సర్పంచ్ జూలూరు ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్ నియమితులయ్యారు. ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు సోమవారం తెలిపారు. కాగా ప్రస్తుతం జూలూరు ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మహిళా అధ్యక్షురాలిగా,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి సేవలు అందిస్తున్నారు .తనపై నమ్మకంతో పార్టీ నాకయత్వం అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహి స్తానని, తన నియామకానికి సహకరించిన పార్టీపెద్దలకు జూలూరు ధనలక్ష్మి బాలనారా య ణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరిగేషన్ అధికారులతో సమావేశమైన ప్రభుత్వవిఫ్ గొంగిడి సునీత



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో నవాబ్పేట్ రిజర్వాయర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్, వాటి కాలువల ద్వారా గుండాల మండలంలోని చెరువులు కుంటలను నింపుట కొరకు ఇరిగేషన్ అధికారులైన ఎస్సీ సుధీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ విద్యాసాగర్, కాంట్రాక్టర్ ధనుంజయతో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సమావేశం నిర్వహించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.



## రైతులకు మూడు గంటలు కరెంటు ఇచ్చే పార్టీకి మనుగడ లేకుండా చేద్దాం

**– ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**



**మునుగోడు జూలై 17 ప్రభాతవార్త :** రైతులకు మూడు గంటలు కరెంటు ఇస్తే చాలు అనే కాంగ్రెస్ పార్టీని మనుగడ లేకుండా చేద్దామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పులిపల్పుల క్లస్టర్ రైతువేదికలో రైతు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండా పురుషోత్తంరెడ్డి అద్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. మూడు గంటలు విద్యుత్ కావాలా, 24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇచ్చే బిఆర్ఎస్ పార్టీ కావాలా వద్దా అని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ప్రతిపక్షాల కుట్రపూరిత ఆరోపణలు ఉచిత విద్యుత్‌పై తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల ప్రజలు గమనించి తగిన బుద్ది చెప్పాలని గత ప్రభుత్వాలురైతుల కోసం ఏనాడు కూడా ఆలోచన చేయని దుర్మార్గపు పాలన చేశారని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునర్ నిర్మాణం, కాలువల పునర్ నిర్మాణం చేసి భూగర్భ జలమట్టం పెరిగే విధంగా తీర్చిదిద్దింది మన ప్రభుత్వమే అన్నారు. రైతులకు పంటల పెట్టుబడి కోసం అడగకుండానే రైతుబంధు ఇస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. 2014 ముందు ఆపద్బంధు పథకం ఉండేది కానీ ఇపుడు రైతుబీమా పేరుతో రూ.5లక్షలు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఇస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ఇస్తున్నాం అన్నారు. మూడు గంటల కరెంటు కావాలా..మూడు పంటలు పండించే పంటలు కావాలా అన్నారు. దుర్మార్గం ఆలోచనలు వ్యవసాయం దండుగ అన్న చంద్రబాబు ఆలోచనలు ఉన్న శిష్యుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, మండల మహిళ అధ్యక్షురాలు కంచె జ్యోతి, ఎంపిటిసిలు వెంకటమ్మ, బి.లింగయ్య, పి.సైదులు, కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫీక్, సర్పంచ్‌లు జి.పరమేష్, మంగయ్య, సైదులు, రైతు సమన్వయసమితి అద్యక్షులు కంబంపాటి శంకర్, నాయకులు తదితరులున్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**తిరుమలగిరి 17 ప్రభాతవార్త :** సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ రామన్ పిల్లి అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండడానికి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే సమాచారాన్ని ఆమోదించవద్దని సమాజంలో రోజురోజుకి సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రజలు నేరగాళ్ల సమాచారాన్ని తమకు ఇవ్వాలని కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు కావాలనే ఫోన్ ద్వారా సమాచారాన్ని ఇస్తూ తమ బ్యాంకుల్లో ఉన్న డబ్బులను కాజేస్తున్నారని అలాగే ఉద్యోగాల పేరిట మోసం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోని ఎంతోమంది తమ ఆస్తులను పోగోట్టుకోని మోసపోయారని ఇప్పటికైన ప్రజలు చైతన్యవంతమై వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ వద్దన్నా... కాంగ్రెస్‌ను ఖాతం చేయాలి

**-విద్యుత్ సరఫరాపై రేవంత్‌రెడ్డి వాఖ్యలు సిగ్గుచేటు**
**-సీఎం కేసీఆర్ చేపట్టిన ఎన్నో సంక్షేమా పథకాలతోనే వ్యవసాయరంగ అభివృద్ధి**
**-రైతులకు వెంటనే రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి**
**-శాసన మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే రవిందర్‌కుమార్**



**పెద్దఅడిశర్లపల్లి,జూలై 17,ప్రభాతవార్త:** కరెంట్ వద్దన్నా కా ంగ్రెసును తెలంగాణ రాష్ట్రంలో ఖతం చేయాలి,3గంటల విద్యుత్ సరఫరాపై రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలు సిగ్గుచేటు అని,రైతుల కోసం సీఎం కేసీఆర్ చేపట్టిన ఎన్నో సంక్షేమా పథకాలతోనే వ్యవసాయరంగ ం అభివృద్ధి చెందిందని,దేశాన్నికే అన్నం పెట్టే రైతులకు 3 గంటల కరెంట్ ఇవ్వాలంటున్న రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని శాసన మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,సోమవారం నాడు మండలంలోని గుడిపల్లి,అంగడిపేట గ్రామంలోని రైతు వేధికలో రైతు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏండ్లు కాంగ్రెస్ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని,అర్ధరాత్రి మోటర్లు ఆన్ చేయాడాన్నికి వెళ్లిన రైతులు ప్రమాదాలకు గురయ్యారని ఈ స ందర్భంగా ఆయన గుర్తుచేశారు.రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమా పథకాలను అడ్డుకుంటూ రైతులపై విషం కక్కుతున్నరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు,రైతును రాజు చేసేందుకు సీఎం కేసీఆర్ 24 గంటల విద్యుత్,సాగునీరు,రైతుబంధు,రైతుభీమా వంటి పథకాలను అమలుచేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు,దేశంలో ఏ రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు వ్యవసాయనికి ఉచితంగా ఇవ్వడంలేదన్నారు,కాంగ్రెస్ పాలనలో కరువులు,కన్నీళ్లు కటిక చీకట్లు అప్పులు ఆత్మహత్యలతో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు అని అన్నారు.రైతులతో పెటుకున్న వాళ్లకు డిపాజిట్లు కూడా రావు.రైతులను వ్యతిరేకించే కాంగ్రెసు రానున్న ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ది చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి,వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, సర్పంచుల ఫోరం అద్యక్షులు మునగాల అంజిరెడ్డి, సర్పంచులు శీలం శేఖర్‌రెడ్డి,గోర్ల సైదమ్మశ్రీనివాస్,మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి,బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్,ఎంపిటీసీ మద్దిమడుగు కళమ్మకర్ణయ్య, బోయ సుదాకర్‌రెడ్డి,బోడ్డుపల్లి మహేందర్, రంగారెడ్డి, నిరంజన్, బోడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన : ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త. జూలై 17:** రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం అనుముల మండలం రామడుగు గ్రామంలోని రైతు వేధిక వద్ద రైతులతో సమావేవం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి వ్యవసాయంపై అవగాహన లేదని, వ్యవసాయానికి మూడు గంటల కరంఎటు సరిపోతుందా అని అన్నారు. వ్యవసాయానికి రెండు పంటలకు కరెంటు ఇచ్చేకేసీఅర్ కావాలా, లేక రోజుకు మూడు గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలో రతైఉలు ఆలోచించుకోవాలన్నారు. వ్యవసాయానపికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు కింద ఎకరానికి 10వేల సహాయం అందజేసి రైతును రాజును చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఅర్‌ది అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని పుఇలపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైరమన్ ఇస్లావత్ రాంచందర్‌నాయకన; జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వరున్ల, ఎన్నమల్ల సత్యం, రమేష్, ఊర్లగొండ వెంకటయ్య, ఉరభి రాంబాబు, వెంకట్‌రాంరెడ్డి, కిరణ్, వెంకటేశ్వర్లు, రాములు, సైదులు, విజయ్, వెంకట్‌రెడ్డి, శేఖర్, ధర్మారెడ్డి, నారాయణరెడ్డి, శ్రీను, నాగరాజు, రవీందర్‌రెడ్డి, నాగరాజు, రామలింగయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే పైళ్ల



**బీబీనగర్, జూలై 17 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్‌లో సోమవారం రైతుల ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉచిత విద్యుత్‌పై రైతుల ఉంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో సిఎం కేసిఆర్ వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించారన్నారు. దీంతో అధిక పంటలు పండించారని తెలిపారు. రైతులకు మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా చాలు అన్న రేవంత్‌రెడ్డి భే షరతుగా రైతాంగానికి క్షమాపణలు చెప్పాలన్నారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుతో తెలంగాణ రైతుల నడ్డి విడిచి ఆంధ్ర రాష్ట్రానికి కృష్ణా నీటిని తీసుకెళ్తే తెలంగాణకు చుక్కనీరు లేని సమయంలో ఉచిత విద్యుత్‌తో రైతులను ఆదుకున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులందరు ముక్త కంఠంతో కేసిఆర్ హాయాంలోనే రైతులు అభివృద్ధి చెందుతున్నారని మా రైతాంగం అంతా మళ్లీ బిఆర్ఎస్‌కె మద్దతు ఇస్తామని ఈ సందర్భంగా స ్పష్టం చేశారు. భే షరతుగా రేవంత్‌రెడ్డికి రైతులకు క్షమాపణలు చెప్పాలి సమావేశం తీర్మాణించింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ కొల్పుల అమరేందర్, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, గోళి పింగల్‌రెడ్డి, గోరుకంటి బాలచందర్ తదితరులున్నారు.

## మర్రిగూడ లో మైనర్ బాలిక కిడ్నాప్ యత్నం

### కేసు నమోదు

**మర్రిగూడ, జూలై 17 ప్రభాతవార్త**

మర్రిగూడ మండలంలో ఓ మైనర్ బాలిక కిడ్నాప్ యత్నం కలకలం సృష్టించింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను చర్లగూడెం ప్రాజెక్టు ఒక ముంపు గ్రామానికి చెందిన వ్యక్తి బలవంతంగా కారులో తీసుకెళ్తుండగా బాలిక తండ్రి ద్విచక్రవాహనంతో వెంబడించారు. వెంటనే స్థానిక మోడల్ స్కూల్ సమీపంలో సదరు వ్యక్తి బాలికను కారులో నుండి వదిలేసి వెళ్లిపోయాడు. ఈ మేరకు బాలిక తండ్రి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డిని వివరణ కోరగా చట్టపరంగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.

# న్యాయమైన సమ్మె పట్ల వివక్షత తగదు

## కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు డిమాండ్

*మిర్యాలగూడ రూరల్, జూలై 17 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికుల సమ్మెను పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమ్మె సోమవారం నాటికి 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు, పంపు ఆపరేటర్లు, కారోబార్లు, ఎలక్ట్రీషియన్, బిల్‌కలెక్టర్లు వంటి గ్రామపంచాయతీ సిబ్బంది కరోనా వంటి పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, జెఎసిని చర్చలకు అహ్వానించి సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఏసుబాబు, బొల్లంపల్లి పాపారావు, జిల్లా నాయకులు అచ్చాలు, శివకుమార్, కొత్త రాజకుమార్‌తో పాటు మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్యముదిరాజ్, గంజి బిక్షం, శివ, అనూక్, దైద నాగయ్య, సైదులు, బుచ్చయ్య,వీరస్వామి,లక్ష్మయ్య, సరస్వతి, శ్రీఉ, మట్టయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే రేసులో ఇరుగు మధు, ఎన్‌ఆర్ఐ కోటాలో పేరు పరిశీలన

*మిర్యాలగూడ క్రైం, జూలై 17 ప్రభాతవాం*

రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్‌గాంధీ అభిమాన సంఘం నేత, మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఇరుగు మధు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యే రేసులో ఉన్నట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు రాహుల్‌గాంధీ ముఖ్య సలహాదారు ఎస్‌సి,ఎస్‌టి,ఓబిసి, మైనార్టీల జాతీయ ఛైర్మన్ కొప్పుల రాజాతో బేటి అనంతరం కాంగ్రెస్ తరుపున ఆయన పేరును మిర్యాలగూడ, నకిరేకల్(ఎస్‌సిరిజర్వుడు) స్థానాల నుండి గ్లోబల్ ఎన్‌ఆర్‌ఐలకు ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన ఇరుగు మధు పేరును పరిశీలించినట్లు వస్తున్న వార్తలపై పలువురు ఎన్‌ఆర్‌ఐలు హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం. విద్యావంతుడు, యువకుడు ఇరుగు మధు పేరు ఎమ్మెల్యే రేసులో ఉండడం పట్టణంలో చర్చనీయాంశమైంది.



# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 17 ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం వారి పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్‌లు అన్నారు. సోమవారం గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలుపుతూ కార్మికులు జివోనెం.60 ప్రకారం వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, కారోబార్ బిల్‌కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామపంచాయితీలలో 50వేల మంది గ్రామపంచాయితీ సిబ్బంది పని చేస్తున్నారు. వీరిలో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు తదితర కేటగిరిల్లో విధులు నిర్వహిస్తున్నారు. గత 20, 30 సంవత్సరాలుగా పని చేస్తున్న గ్రామ పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పీఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం గ్రామపంచాయితీ సిబ్బ ందికి రూ.19 వేలు చెల్లించాలని, ఆలోపు జివో.నెం.60లో పేర్కొన్న వేతనాలను కేటగిరిల వారీగా పంచాయితీ సిబ్బందికి నెలకు రూ.15,600లు చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవా ్వలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతిలోనే వివిధ కేటగిరిలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిఐటియు మండల అధ్యక్ష, కార ్యదర్శులు ఎస్‌కె.అసాన్‌మియా, కొప్పులవీరారెడ్డి, వెంకటరెడ్డి, కనకయ్య, మేరమ్మ, ఎల్లమ్మ, రవి, సునీల్,సత్యనారాయణ, సిహెచ్.శ్రీను, సైదులు, పున్నయ ్య, రంగారెడ్డి, నాగమణి, వెంకటేశ్వర్లు, నవీన్, రామయ్య, కోటయ్య, నాగరాజుతదితరులు పాల్గొన్నారు.

# 12వ రోజు పూర్తిచేసుకున్న గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె

*మోటకొండూరు ప్రభాతవార్త:*

మోటకొండూరు మండలం ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె సోమవారం 12వ రోజుకు చేరుకుంది, కార్మికులందరూ చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ సలహాదారుడు గంధమల్ల నరసింహ మాట్లాడుతూ.. గత 12 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ కుటుంబాలను కూడా పట్టించుకోకుండా ప్రజలే తమ పని అనుకుని అనేక కష్టాలు పడుతూ గ్రామాలలో ప్రజలకు సేవా చేశారని, ప్రపంచంలోనే రాష్ట్రాన్ని అనేక గుర్తింపులు తేవడానికి గ్రామాలలో ఉదయాన్నే లేచి సాయంత్రం వరకు గ్రామాన్ని శుభ్రరుస్తూ ఎన్నో అవార్డులు తీసుకొచ్చారని, ప్రభుత్వం పట్టించుకోకుండా వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా, మల్టీపర్పస్ పేరుతో రూ.8,500 ఇవ్వడంతో నిత్యం పెరుగుతున్న ధరలకు ఎలా కుటుంబాలు గడుస్తాయని, అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు, గోసాంగి పరమేశ్వర్, బొట్ల గణేష్, బోగారం వీరస్వామి, రామ్ యాదయ్య, నరసింహ, అరున, మణెమ్మ, యాదమ్మ, చంద్రమ్మ, లలిత, మార్కమ్మ, కవిత, రాధా, మైసయ్య, లలిత, యాదమ్మ, ఎల్లమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ క్యాన్‌ల పంపిణీ

*మోటకొండూరు ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చాడ గ్రామంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో బీర్ల ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లను గ్రామశాఖ ఇంచార్జ్ జెట్ట అంజయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శిఖర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఈర్ల మైశయ్య, పంగ బిక్షపతి, వనం శ్రీధర్, రమేష్, వెంకటేష్, మురళి, తిరుపలి, జయంత్‌రెడ్డి, ప్రభాకర్, మహేష్, విజయ్, శంకర్, కోటయ్య, శ్రీనివాస్, దాసు, చిరంజీవి, శ్యామ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జేబు దొంగ అరెస్ట్: సిఐ సత్యనారాయణ

*మిర్యాలగూడ క్రైం, జూలై 17 ప్రభాతవార్త*





జన సమ్మర్ధం ఉన్న చోట దొంగతనాలు చేసే పిక్‌పాకెటర్‌ను సోమవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మిర్యాలగూడ రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 15న మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పలువురి జేబులు కత్తిరించిన ఎపిలోని నందిగామకు చెందిన దాసరి బాజిని అరెస్ట్ చేసి రూ.8వేల నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. నిందితున్ని కోర్టుకు రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. రూరల్ ఎస్ఐ నర్సింహులు, సిబ్బందిని సిఐ అభినందించారు.

# ఎఎంసి చైర్మన్ బుచ్చయ్యకు ఘన సన్మానం

*మిర్యాలగూడ రూరల్, జూలై 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం వ్యవసాయ మార్కెట్‌కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన బైరం బుచ్చయ్య(సంపత్) దంపతులను సోమవారం దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, కొండా లక్ష్మణ్‌గౌడ్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు లింగారెడ్డి, హనిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*నూతనకల్ 17 ప్రభాతవార్త*



ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఉడుగుల సత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల అనుసారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్థానిక ఎంపిటిసి-2 పన్నాల రమ మల్లారెడ్డి క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు వెంకన్న, సైదులు, సతీష్, గణేష్, బుల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులతో చర్చలు జరపాలి

*పెన్‌పహాడ్, జూలై 17 ప్రభాతవార్త*

తమ న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయాలని గత 12 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సబబు కాదని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి పేరొ ్కన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు జరుగుతున్న సమ్మెకు కెవిపిఎస్ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను రక్షించడం కోసం కరోనా సమయంలో కృషి చేసిన గ్రామపంచాయితీ కార్మికుల పట్ల ప్రభుత ్వ నిర్లక్ష్య వైఖరి సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కారి ్మకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కార్మికుల సమ్మెలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు పాల్గొని మద్దతు తెలుపుతున్నా ప్రభుత్వం కనీస ఆలోచన చేయకపోవడం దుర్మార్గమన్నారు. వెంటనే గ్రామపంచాయితీ జేఏసీతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలను



పరిషా ్కరం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు శ్రీనివాస్, కృష్ణ, నాగరాజు, నాగయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 12 వేలకు పైగా గ్రామపంచాయితీల్లో 50 వేల మందికి పైగా గ్రామపంచాయితీ సిబ్బందిగా పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనం అందడం లేదన్నారు. అత్యధిక మంది ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. గ్రామపంచాయితీ కార్మికులను రెగు ్యలర్ చేయాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిషా ్కరంలో ప్రభుత్వం నిర ్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, అర్హత గల కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీ జెఏసి నాయకులతో చర్చలు జరిపి గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కొప్పుల రజిత, చిన్నపంగ నర్స య్య, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక

*మోతె, జూలై 17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో సోమవారం పాల సంఘం ఎన్నికల్లో పాల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు నరసయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పది మంది డైరెక్టర్లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా విశ్రాంత ఉద్యోగి మెట్టు నారాయణరెడ్డి పర్యవేక్షణలో డైరెక్టర్లు చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా ఎన్నికైన బొడ్డు నరసయ్య మాట్లాడుతూ డైరెక్టర్లు, చైర్మన్‌ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో పాలకేంద్రాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్క రామచంద్రారెడ్డి, ఎన్. పద్మ, సైదా.



వెంకటేశ్వరరెడ్డి, రంగయ్య, మైసయ్య, వెంకన్న, ప్రద్యుమ్నరెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రాచీన సంపదకు నిలయం ఫణిగిరి భౌద్ధక్షేత్రం



*నాగారం 17 ప్రభాతవార్త*

ప్రాచీన సంపదకు నిలయం ఫణిగిరి భౌద్ధక్షేత్రమని పురావస్తు పరిశోధకుడు డాక్టర్ ఈమని నాగిరెడ్డి అన్నారు. పురావస్తు పరిశోధన బృందంతో కలిసి సోమవారం మండల పరిధిలోని ఫణిగిరి భౌద్ధక్షేత్రాన్ని సందర్శించి మాట్లాడారు. పురావస్తు పరిశోధనల్లో భాగంగా ఫణిగిరి భౌద్ధక్షేత్రాన్ని సందర్శించడానికి వచ్చినట్లు తెలిపారు. ఫణిగిరి భౌద్ధక్షేత్రం తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుందని అన్నారు. ఫణిగిరిలో ఉన్న భౌద్ధ శిల్పాలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అలాగే గుట్టపై ఉన్న స్థూప చైత్యాలను, శిల్పాలను, మహా స్థూపాలు, విహార గదులు, శిలా స్థావరాలు,బుద్దుని జాతక కథలు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని తాత్కాలిక మ్యూజియంలో భద్రపరిచిన స్థూపాలను, శిల్పాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ సిబ్బంది వీరయ్య, యాకయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోమావతి పూజలు

*సూర్యాపేట కల్చరల్, జూలై 17 ప్రభాతవార్త*



జిల్లా కేంద్రంలోని సాయినగర్ సాయిబాబా దేవాలయంలో సోమవారం అమావాస్య సందర్భ ంగా స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం విశేషంగా అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమావతి అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే త్రిమూర్తులు గల రావిచెట్లు, వేపచెట్టు, మేడిచెట్టు ఈ మూడు వృక్షాలకు ప్రత్యేకంగా పూజ చేయించుకోవడం వల్ల కుజదోషం, గ్రహదోషాలు, ఈతిభాదలు, ఆర్థిక సమస్యలు, సంతానం లేని వారు పూజలు చేయడం జరుగుతుందని భక్తుల నమ ్మకం. ఈ వృక్షాల దగ్గర ప్రతి అమావాస్యకు 21 ప్రదక్షిణలు చేస్తే చాలా విశేష ఫలితం కలుగుతుందని నమ్మకం. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సవరాల సత్యనారాయణ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు వలివేటి విశ్వేశ్వరశర్మ, మామిళ్లపల్లి గంగాధర్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట వార్త

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్‌కు ఘనంగా సన్మానం

*ఆలేరు, జూలై 17, ప్రభాతవార్త:*



ఆలేరు మున్సిపల్ పరిధిలో ఎనిమిదవ వార్డుకు చెందిన పాశికంటి శ్రీనివాస్‌కు ఇటీవల నూతన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేయడంతో సోమవారం స్థానిక కమలమ్మ జనార్దన్ ఫంక్షన్ హాల్‌లో ఆలేరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు తిరందాస్ దనంజయ్య, అద్యక్షతన ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి నర్సి ంహులు, జిల్లా ఉపాధ్యక్షులు బేతి రాములు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, బోట్ల సంపత్, గుజ్జ అశోక్, చిట్టిమిళ్ల వెంకటేష్, చింతకింది రాములు, ఎలగందుల రామారుషి, చిట్టిమిళ్ల సిద్దులు, భువనగిరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఉద్యోగుల సంఘ నాయకులకు ఘనంగా సన్మానం

*ఆలేరు, జూలై 17, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామానికి చెందిన యాదాద్రి భువనగిరి జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బండారి ప్రసాద్ ముదిరాజ్ లను సోమవారం నాడు ముదిరాజ్ మహాసభ జిల్లా అద్యక్షులు కొలుపుల హరినాథ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ, ప్రసాద్‌లు తమ విదులను నిర్వహిస్తూ, ముదిరాజ్ కుల సభ్యులతో పాటు ఇతర వెనుకబడిన కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని చెప్పారు. ముదిరాజ్ సంఘంతో పాటు వీరు నిర్వహించే విధులలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాశించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చాడ నాగరాజ్, ఉపాధ్యక్షులు గుర్రాల బాలరాజ్ ముదిరాజ్, జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ శంకర్, ముదిరాజ్‌తో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

*పెన్‌పహాడ్, జూలై 17 ప్రభాతవార్త*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీలో 2023-24 విద్యా సంవత్స రానికి గాను ఓపెన్ టెన్త్ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మైలారాపు వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 10వ తేదీ లోగా అభ్యాసకులు ప్రవేశాలు పొందాలన్నారు. పూర్తి వివరాలకు పాఠశాల కార్యాలయంలో, 85559 36427 నెంబర్‌ను స ంప్రదించాలన్నారు.

# తీగ లాగితే కదులుతున్న డొంక

**-తుకాల వ్యత్యాసంపై దృష్టిసారించిన జిల్లా కలెక్టర్**

**-ఉక్కిరిబిక్కిరి అవుతున్న మిల్లర్లు**

**-తవ్వినకొద్ది అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం**

**-షోకాజ్ నోటీసులు అందుకున్న కేంద్రాల**

*గుండాల, ప్రభాతవార్త :*

ధాన్యం కొనుగోళ్ళ వ్యవహారంలో చోటు చేసుకున్న తూకాల వ్యత్యాసంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి కూపీ లాగుతున్నారు. ఆరుగాలం చమటోడిన పండించిన వరి ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లు అడ్డగోలుగా అందినకాడికి దోచుకున్నారన్న ఆరోపణలు వచ్చి తరుణంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి తూకాల్లో చోటు చేసుకున్న వ్యత్యాసం పరిణామాలపై కొనుగోలు నిర్వహకులకు ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో తుకాల వ్యత్యాసంలో సుమారు రూ.50కోట్లు విలువ చేసే ధాన్యం డబ్బులు రైతులు కోల్పోవాల్సిన దుస్థితి నెలకొన్నట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో 321 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో 228 పీఏసీఎస్, 83 ఐకేపీ, 10 ఎఫ్ పీవో కేంద్రాలుగా ప్రారంభించారు. వీటి ద్వారా జిల్లాలో సుమారు 43,924 మంది రైతుల నుండి 3.90లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అందుకు గాను ప్రభుత్వం నుండి సుమారు రూ.790 కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలుస్తుంది. ఇందులో ఏ గ్రేడ్ కింద 1.30లక్షల టన్నుల ధాన్యం, బీ గ్రేడ్ కింద 2.60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు అధికారులు తయారు చేసిన గణంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో 228 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా వ్యత్యాసం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలో భారీ వ్యత్యాసం ఉన్నట్లు తెలుస్తుంది. తాలు, తరుగుల పేరుతో బస్తాకు రెండు కిలోల చొప్పున క్వింటాలుగా 5 కిలోల చొప్పున జబర్ధన్‌గా ముక్కుపిండి రైతుల ధాన్యాన్ని కటింగ్స్ చేయడంతో అందుకు గాను గల కారణాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. తరుగు, తాటు గింజల పేరుతో క్వింటాలకు 5 కేజీల చొప్పున ధాన్యాన్ని దోచుకున్న సంఘటనలు ఉన్నాయి. జిల్లాలో జైనపల్లి కొనుగోలు కేంద్రంలో సుమారు 13,893 క్వింటాలు ధాన్యం కొనుగోలు చేస్తే అందులో సుమారు 4,547 క్వింటాలు, అలినగర్ కొనుగోలు కేంద్రాలో 14,143 క్వింటాల ధాన్యం కొనుగోలు చేస్తే అందులో 4,469 క్వింటాలు, గుండాల మండలం మసానిపల్లి కొనుగోలు కేంద్రంలో 6,351 క్వింటాలు ధాన్యం తూకం వేస్తే అందులో 2,555 క్వింటాళ్ళ ధాన్యం తాలు, తరుగు పేరిట కటింగ్ జరిగినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 968 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో నల్గొండ జిల్లాలో 346, సూర్యాపేట జిల్లాలో 296, యాదాద్రి భువనగిరి జిల్లాలో 326 చొప్పున కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుండాల మండలంలోని 10 పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల ద్వారా 1,95,080బ్యాగులు తూకం తరుగు పేరిట కటింగ్ చేసినట్లు సమాచారం. అలాగే ఐకేపీ ద్వారా 1,20,475 బ్యాగులను కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆత్మకూరు మండల శాఖ ద్వారా 80 యూనిట్లు రక్తం సేకరణ

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో సోమవారం జరిగిన రక్తదాన శిబిరంలో 80 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై శిబిరం ప్రారంభించారు. అదేవిధంగా సీపీఆర్ అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రక్తదానం మహా గొప్పదని, ఆ రక్తంతో మనకు తెలియకుండానే ఇతరులకు ప్రాణదానం చేసినవారం అవుతామని, రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను కొనియాడారు. గుండె ఆరెస్టు గురించి సిపిఆర్ శిక్షణ అందరికీ అవసరమని, శిక్షణ ఇచ్చిన మోత్కూరు డాక్టర్‌ను కొనియాడారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్లడ్ బ్యాంక్ టీం రక్త సేకరణ చేస్తారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మినర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు. మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పూర్ణచందర్ రాజు స్వాగతం పలికారు. ఏసిపి చౌటుప్పల్, ఎంపీడీఓ ఆత్మకూరు, ఎస్ఐ



ఆత్మకూరు, సర్పంచ్ నగేష్, ఎంపీటీసీ కవిత, రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్ ఎస్ఎన్ చారు, బిక్షపతి, శంకర్‌రెడ్డి, నాతి బిక్షపతి, నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు శంతన్‌రాజు, కార్యదర్శి మురళీ కృష్ణ, నరేష్, క్యాంపు చైర్మన్ అజీం, కార్యదర్శి శ్రీనివాస్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాచారంలో పలువురికి మాజీ సర్పంచ్ ఆర్థిక సాయం

*మోత్కూరు ప్రభాతవార్త:*



మండలంలోని దాచారం గ్రామంలో మారుపాకల మురళి చనిపోయినందున బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్ వారి యొక్క పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, వారికి గాను రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ స్వీపర్‌గా పనిచేస్తున్న బాల నర్సమ్మ కోడలు సూరారం ఇటీవల పక్షవాతం వచ్చి కాళ్లు, చేతుల పడిపోయినందున వారి యొక్క పరిస్థితిని గమనించి, వారి యొక్క కుటుంబానికి కడమంచి వస్తాద్ రూ.3వేలు ఆర్థిక సాయం అందించారు.మేడబోయిన యాదగిరి, బుంగ సైదులు, అంతటి నరేందర్ దేవుని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

*భువనగిరి ప్రభాతవార్త:*



ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ భువనగిరి నూతన ప్రెసిడెంట్‌గా అరుణ, సెక్రటరీగా డాక్టర్ చావా అసలేష ట్రెజరర్ వెంకమ్మతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం పట్టణంలోని ఆర్కే హాస్పిటల్ నందు ఘనంగా నిర్వహించాఉరు. ఈ కార్యక్రమం నందు ఇన్నర్ వీల్ ఫాస్ట్ ప్రెసిడెంట్ చాటర్ మెంబర్ డాక్టర్ జయశ్రీ, ఫాస్ట్ ప్రెసిడెంట్ సిడబ్ల్యూసి చైర్మన్ బండారు జయశ్రీ, ఫాస్ట్ ప్రెసిడెంట్ కల్పన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లావణ్య తమ కాలర్ను కొత్త ప్రెసిడెంట్ అరుణకు అందించారు. అదేవిధంగా సెక్రటరీ జ్యోతి చాటర్ నూతన సెక్రటరీ అసలేషకు అందజేశారు. తదనంతరం ఇన్స్టాలేషన్ ఆఫీసర్ బండారు జయశ్రీ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నందు రోటరీ అసిస్టెంట్ గవర్నర్ నిమ్మయ్య, ఇన్నర్ వెల్ సభ్యులు భువనగిరి రోటరీ క్లబ్ భువనగిరి, రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్, ప్రెసిడెంట్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# భువనగిరి డివిజన్‌కు మూడు రోజులపాటు గోదావరి జలాల సరఫరా నిలిపివేత

*భువనగిరి ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చే హైదరాబాద్ మెట్రో బోర్డు నీటి సరఫరాలో ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు అంతరాయం ఏర్పడుతుందని, దీని వలన గోదావరి నుండి వచ్చే నీటి సరఫరా చేయలేమని, కార్య నిర్వాహక ఇంజనీర్ డి.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు వచ్చే మెట్రో బోర్డు 3వేల మిల్లీమీటర్ల వ్యాసార్ధ కలిగిన పైపులైను పెద్దపల్లి జిల్లాలో అప్పన్నపేట చెరువు దగ్గర మరేమ్మత్తుల కారణంగా హెచ్ఎం డబ్ల్యూఎస్ వారిచే గోదావరి త్రాగునీటిని ఈనెల 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు నిలిపివేయడం జరుగుతుందని, దీని కారణంగా జిల్లాలోని బొమ్మలరామారం, తుర్కపల్లి, రాజాపేట, ఆలేరు, బీబీనగర్, వలిగొండ, భువనగిరి, ఆత్మకూరు, మోటకొండూరు, యాదగిరిగుట్ట, పోచంపల్లి, రామన్నపేట(8) మండలాల పరిధిలోని ఆవాసాలకు గోదావరి నుండి వచ్చే మంచి నీటి సరఫరా చేయలేక పోతున్నమని తెలిపారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు సన్మానం

*భువనగిరి ప్రభాతవార్త:*



రోటరీ క్లబ్ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో అడ్వకేట్‌లు పైళ్ల లింగారెడ్డి, నరసింహా యాదవ్, గోదా వెంకటేశం, పడమటి జగన్‌మోహన్‌రెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటర్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పలుగుల ఆగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ చెన్నై లక్ష్మణ్, మాజీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, మాజీ కార్యదర్శి కరిపే నర్సింగ్‌రావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# భిక్షాటన చేసిన జిపి కార్మికులు

*గుండాల ప్రభాతవార్త:*



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్లు సోమవారం మండల కేంద్రంలో భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. 12వ రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో యామగాని గోపాల్, బూడిద రాములు, ఇటుకల పరుశురాములు, మల్లయ్య, రామకృష్ణ, రేణుక చంద్రమ్మ, శ్రీను, మల్లయ్య యాదయ్య, గిరిబాబు, భాను ఇందిరా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ఎండగడతాం

*గుండాల ప్రభాతవార్త:*

ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడతామని బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ పడాల శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని అంబాల, బండ కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయడంతోఆపటు అర్హులైన వారందరకీ ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బండ కొత్తపెల్లి, అంబాల గ్రామాల నుంచి పలువురు కార్యకర్తలు, నాయకులు బీజేపీ పార్టీలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరాఠీ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ సిబ్బంది రాస్తారోకో, నిరసనలు

మేళ్ళచెరువు జూలై 17 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువు ప్రధాన రహదారిపై సోమవారం మండలస్థాయి గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు రాస్తారోకో, నిరసనల కార్య క్రమాలను నిర్వహించారు. తమ న్యాయమైన కోర్కెలను రాష్ట్ర ప్రభు త్వం అమలు చేయాలని, తమ కుటుంబాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ న్యాయం చేయాలని కోరుతూ అధికారులకువినతిపత్రాలను అందజేశారు. ఈ కార్య క్రమాలలో వట్టెపు సైదులు, అన్నెపంగు వెంకటేశ్వర్లు, పుసుపులేటి మల్లికార్జు న్‌రావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కోడె సత్యం, చినపంగు కోటయ్య, సాదా వెంకన్న, భూక్యా సైదా, చలమల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, మోషయ్య, వీరయ్య, భూలక్ష్మి,




మరియమ్మ, జ్యోతి, వాణితోపాటుఅన్ని గ్రామపంచాయితీల సిబ్బంది, పారిశుధ్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# దళిత ఎంపిటిసికు న్యాయం చేయాలి

మేళ్ళచెరువు జూలై 17 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో సోమవారం జరిగిన దళితుల సమావేశంలో స్థానిక దళిత కులానికి చెందిన ఎంపిటిసి అన్నెపంగు పెదశంభయ్య మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార ్యక్రమాల్లో, పోటోకాల్ విషయంలో, శిలాఫలకంపై పేర్ల విషయంలో తనకు ప్రతినిత్యం అనేక విధాలుగా అవమానిస్తున్నారని, చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. తనకు జరిగిన అవమా నాలన్నీ లిఖితపూర్వకంగా అధికారులకు అందజేశానని, సంబంధిత బాధ్యులపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకొని ఎంపిటిసి స్థానానికి, ఎంపిటిసి హోదాకు న్యాయం



చేయాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు దళిత కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# కూరగాయల ధరలు అదుపు చేయడంలో విఫలం చెందిన పాలకులు

నల్లగొండటౌన్ జూలై 17 ప్రభాతవార్త

పెరిగే ధరలకు హద్దు లేదు, కేంద్ర పాలకులకు బుద్ది లేదని కూరగాయల ధరలు అదుపు చేయడంలో పాలకులువిఫలం చెందారని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి విమర్శించారు. సోమవారం జిల్లాకేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో కూరగాయలతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. టమాట రూ.140లు, కూరగాయలురూ.80 నుండి రూ.100లు వరకు కేజీ పెరిగిపోయినప్పటికీ ధరలు అదుపు చేయడంలో చిత ్తశుద్దిలేని పాలకులుప్రజలపై భారాలు మోపుతున్నారని పేర్కొన్నారు. కార్పోరేట్ దోపిడీదారులకు దేశాన్ని దోచి పెడుతున్నారని సిగ్గులేని పాలకులు తీరు ప్రజలు గమనించాలన్నారు. నేడు పెరుగుతన్న ధరలతో కొనలేని తినలేని పరిస్థితులు దాపురించాయని, ఏం కొనేటట్లు లేదు ఏం తినేటట్టు లేదు ధరలు ఇట్లా పెరగబట్టే నాగులు నాగన్న పాలించే పాలకులునాగులు నాగన్న



మన నడ్డి విరగ్గొట్టి నాగులో నాగన్న అన్న చందంగా తయారైందని ప్రజలు పాలకులకు బుద్ది చెప ్పడం తప్ప వేరే మార్గం లేదని ఆవేదన వెలిబుచా ్చరు. ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, పట్టణ అధ్యక్షురాలు తుమ్మల పద ్మ, సాబేర బేగం, సుఫ్రత్ ఉన్నీసా, పుష్పలత, భార్గవి, గీత, కవిత, నర్మద, స్వప్న తదితరులు

# బాల సాహిత్యానికి పెండెం జగదీశ్వర్ సేవలు చిరస్మరణీయం

నల్లగొండటౌన్ జూలై 17 ప్రభాతవార్త

బాల సాహిత్యాన్ని ప్రోత్స హించడమే పెండెం జగదీశ్వర్‌కు నిజమైన నివాళి అని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. సోమవారం నాగార్జున కళాశాలలో పెండెం జగదీశ్వర్ సా ్మరక జాతీయ పురస్కార ప్రదానోత్స వ సభకుఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్యఆధ్యక్షతన జరిగిన కార్య క్రమంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ జగదీశ్వర్ మరణానంతరం ఆయన మిత్రబృందం జగదీశ ్వర్ కీర్తిని చిరస్థాయిగా నిలిపేందుకు పురస్కారాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమంలో విశిష్ట అతిదిగా పాల్గొన్న పుప్పాల కృష్ణమూర్తి మాట్లాడుతూ పెండెం జగదీశ్వర్ సాహిత్యాన్ని ప్రభుత్వం పాఠశాలల, గ్రందాలయాలకు సరఫరా చేయవలసిన అవసరం ఉందన్నారు. జగదీశ్వర్ పాఠ్యపుస్తక రచయితగా,జాబిలి సంపాదక వర్గ సభు ్యడిగా బాలల కోసం అనేక విశిష్ట



రచనలు చేశాడని కోమటిరెడ్డి బుచి ్చరెడ్డి అన్నారు. ప్రముఖ కవి ఏబూషి నర్సి ంహా జగదీశ్వర్ స్మారకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు కూరెళ్ల శ్రీనివాస్, మాదగాని శంకరయ్య, పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ ఉప్పల పద్మ, డాక్టర్ మండలస్వామి, సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, డాక్టర్ చింతోజు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నల్లగొండటౌన్ జూలై 17 ప్రభాతవార్త

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధా ్యయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల ఉపాధా ్యయుల సమస్యల పరిష్కారానికి టిఎస్ యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని క్లాక్‌టవర్ సెంటర్‌వద ్ద టియస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా గురుకులాల ఉపాధ్యాయుల జిల్లా కన్వీనర్ జి.రాంబాబు అధ్యక్షతన జరిగిన నిరసన దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యకు విజయవంతమైన నమూనాగా ఉన్నాయన్నారు. ఈ విజయాల వెనుక గురుకులాల ఉపాధ్యాయుల శ్రమ, అంకిత భావం ఉందని తెలిపారు. గురుకులాల అన్ని అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలని, అన్ని సొసైటిల బోధన సమయాన్ని ఒకేవిధంగా ఉండేలా మార్చాలని, అన్ని గురుకులాల్లో బదిలీలు, పదోన్నతులు వెంటనేచేపట్టాలని డిమాండ్ చేశారు. కేర్ టేకర్, డిప్యూటీ వార్డెలను ప్రత్యేకంగా నియమించి ఉపాధ్యాయులనునైట్ డ్యూటిల నుంచి మినహాయించి కా ం ట్రాక్ట్, గెస్ట్, పార్ట్‌టైం, ఔట్‌సోర్సి ంగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే, 2నెలల వేతనం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్‌రెడ్డి,



గురుకులాల నుంచి రాధా, శివ, శశిదర్, జ్యోతిబాబు, సంజయ్‌కుమార్, మధు, నాగరాజు, ఉపేందర్, సునీల్, వెంకట్, ప్రసాద్, టిఎస్ జిల్లా, మండల బాధ్యులు,ఉపాధా ్యయలు పాల్గొన్నారు.




# బాధితుడికి ఆర్ధిక సహాయం అందించిన పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండటౌన్ జూలై 17 ప్రభాతవార్త



నల్లగొండ పట్టణ పరిధిలోని 3వ వార్డు శేషమ్మగూడెంకు చెందిన ఏలకొండ శ్రీకాంత్ ఆదివారం ప్రమాదవశాత్తు బైక్ యాక్సిడెంట్ జరగడంతో తీవ్ర గాయాలతో ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, 8వవార్డు కౌన్సిలర్ పిలి ్ల రామరాజు యాదవ్ సోమవారం హాస్పటల్‌కు వెళ్లి బాదితునికి మనోధైర్యం చెప్పి హాస్పటల్ సూపరిండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబానికి ఆర్ధిక సహాయంగా రూ.10వేలు అందజేశారు.

# జపాన్ కరాటే షాటో ఫెడరేషన్ జిల్లా చైర్మెర్‌గా వరికుప్పల శివరాజు

శాలిగౌరారం 17 ప్రభాతవార్త



నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన కరాటే ఛాంపియన్ వరికుప్పల శివరాజు జపాన్ కరాటే షాటో ఫెడరేషన్ నల్గొండ జిల్లా చైర్మెన్‌గా నియమితులయ్యారు. శివరాజు గత సంవత్స రం ఏషియన్ అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించాడు. ఇటీవల సిద్దిపేటలోని ఇందిరానగర్‌లో నిర్వహించిన జపాన్ కరాటే షాటో ఫెడరేషన్ సమావేశంలో తెలంగాణ వ్యవస్థాపక చైర్మెన్ ఎం.ఎస్.పాషా బంగారు పతకం గ్రహీత వరికుప్పల శివరాజును నల్గొండ జిల్లా చైర్మెన్‌గా నియమించారు. ఈ సందర్భంగా శివరాజు జగిత్యాల జిల్లా చైర్మెన్ పసునూరి అనివాష్, జపాన్ కరాటే షాటో ఫెడరేషన్ సంస్థ విద్యార్థులు, కరాటే మాస్టర్లు తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు బిక్షాటన

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో గత 8 రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు, పర్మినెంట్ చెయ్యాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెకు సోమవారం బిక్షాటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. ప్రతినిత్యం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులు సమ్మె చేస్తున్న పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, కార్యదర్శి భూషి శేఖర్, కోశాధికారి తోటి కృష్ణ, కార్యవర్గ సభ్యులు పలుగుల్ల ప్రశాంతి, భువనేశ్వరి,



పోచమ్మ, ఆశీర్వాదం, చింటూ, వరలక్ష్మి, మహేష్, యాదయ్య, పుష్ప, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.1లక్ష విరాళం అందజేసిన గట్టు తేజస్వి నిఖిల్

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.లక్ష విరాళాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గట్టు తేజస్వి నిఖిల్ సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాఘవేందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో దొంగతనాలను అరికట్టడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం ఎస్ఐ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ



సర్పంచ్ హరినాయక్, ఉపసర్పంచ్ సీతరాజు, బారాస సీనియర్ నాయకులు సీత నారాయణ, పనగట్ల రాజనర్సయ్య, పులి బాలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి శ్రీకాంత్, లక్ష్మీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


## రైతు వ్యతిరేక విధానాలపై అవగాహన

నార్కట్‌పల్లి, జులై 17 ప్రభాతవార్త

కా ంగ్రెస్ పార్టీ, భారతీయ జతా పార్టీలు అవలంబిస్తున్న రైతువ్యతిరేక విధానాల మీద మండల రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ఐటీ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం నార్కట్‌పల్లి పట్టణంలోని రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు రైతు బంధు సమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి అన్ని గ్రామాల సర ్పంచ్‌లు,ఎంపిటిసిలు,రైతుబంధు సమితి అధ్యక్షులు,గ్రామాల్లో ఉన్న రైతులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు

## చట్టాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత

నార్కట్‌పల్లి, జులై 17 ప్రభాతవార్త



భావిభారత పౌరులుగా చట్టాలను గౌరవించి వాటిపట్ల మన తోటి వారికి కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిద అని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు అన్నారు.సోమవారం మండలంలోని రేణుకా ఎల్లమ్మగార్డెన్స్‌లో మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.విశ్వవిద్యాలయ విద్యను పూర్తి చేసుకుని వివిధ రంగాలలో స్థిరపడబోతున్న విద్యార్థులంతా సమాజానికి మార్గదర్శకులు కావాలని, తమ తోటివారికి అందరికీ సామాజిక బాధ్యతలపట్ల, చట్టాలపట్ల అవగాహన కల్పించడంతో పాటు ఆచరించాలని, వాటివల్ల కొంతమంతి బాగుపడినా సామాజిక విలువలు కాపాడబడతాయని ఆయన అన్నారు.

## గ్రామపంచాయితీ సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలి

నార్కట్‌పల్లి, జులై 17 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కేవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు జిట్టా నగేష్ అన్నారు.తమకు డిమాండ్లను తర్చాలంటూ గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతూ సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న కార్మికులను కలిసి వారికి సంఘీభావం తెలిపారు.నూటికి తొంబైశాతం మంది పేదలు దళితులు ఉన్న గ్రామపంచాయితీ సిబ్బంది అంటే కేసీఆర్‌కు చిన్న చూపు ఎందుకు అని ఆయన ప్రశి ్నంచారు.ప్రభుత్వం వెంటనే వారి డిమాండ్లను తీర్చాలని , కార్మికులకు కెవిపిఎస్ అండగా ఉంటుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చెరుకు పెద్దులు, కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు దండు రవి, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తోటి చిన్ననాటి స్నేహితునికి మిత్రుల సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నమిల ఉన్నత పాఠశాలలో 1998-99 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన ఊట్కూరు సత్యనారాయణ ఆకస్మికంగా మరణించగా సోమవారం వారి కుటుంబాన్ని తోటి చిన్ననాటి స్నేహితులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. సత్యనారాయణ పాఠశాల స్థాయి తోటి స్నేహితులు అందరూ కలిసి రూ. 50వేలను జమ చేసి బాధిత కుటుంబానికి అందజేశారు. సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. స్వతనారాయణ కుటుంబానికి తోటి స్నేహితులు అందించిన మనోధైర్యం, సాయం పట్ల గ్రామంలోని, మండలంలోని అన్ని పార్టీల నాయకులు, జర్నలిస్టులు, యువకుల, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించి, ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

## రఘునాధపురంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:



మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆవరణలో పెద్దల జ్ఞాపకార్థంగా ఆలేరు వాస్తవ్యులు సముద్రాల కుమార్ ధర్మపత్ని రాములమ్మలు వారి తల్లిదండ్రులు తండ్రి వీరయ్య, తల్లి వీరమ్మ, అన్నమ్మల జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపురం ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందించారు. మొదటగా శ్రీ వాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దాత సముద్రాల కుమర్ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా పెండెం జగదీశ్వర్ 5వ వర్ధంతి

మోత్కూరు ప్రభాతవార్త:



సోమవారం దివంగత బాలసాహితీ వేత్త, కవి పెండెం జగదీశ్వర్ 5వ వర్ధంతి సందర్భంగా ప్రజాభారతి అధ్యక్ష, కార్యదర్శులు అరవిందరాయుడు, గుమిడెల్లి వెంకన్న, కోశాధికారి జి.వెంకటేశ్వర్లు, సాంస్కృతిక కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు ప్రధానోపాధ్యాయులు ఇండ్ల రాంప్రసాద్ తదితరులు పెండెం జగదీశ్వర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

## జీపీ కార్మికుల సమ్మెకు సీపీఐ సంఘీభావం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గత 12 రోజులుగా ఎంపీడీఓ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ వర్కర్స్ చేస్తున్న సమ్మెకు మద్దతుగా భారత కమ్యూనిస్టు పార్టీ సంఘీభావం తెలుపుతూ సిపిఐ ప్రతినిధి బృందం వెళ్లడం జరిగింది. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నటువంటి సమ్మె న్యాయమైందని, వారి యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి రామాలయంలో అన్నదాన కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి అమావాస్యన జరుగు అన్నదాన కార్యక్రమానికి జగదేవపూర్ వాస్తవ్యుడు పోతుగంటి సావిత్రమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారుడు పోతుగంటి అమర్నాథ్ 25 కిలోల బియ్యం, హనుమాండ్ల పద్మ డబ్బుల రూపకంగా రూ.1020, ఎల్లోజు ఆగాచారి రూ.2001 దేవాలయ అన్నదాన కమిటీకి సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శాసన సభ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం బిఆర్ఎస్‌దే

**....నట్వగిరిధర్**



*చింతపల్లి,17జులై,ప్రభాతవార్త:*
రాష్ట్రంలో రాబోయే శాసన సభ ఎన్నికల్లో దేవర కొండ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ రమావత్ రవీంద్రకుమార్‌దే హ్యాట్రిక్ విజయం, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో దేవరకొండ ఖిల్లాపై విజయ దుంధుభి మోగించడం ఖాయం అని సోమవారం ఒక ప్రకటనలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు నట్వ గిరిధర్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం గల్లీలో మొదలైన కొట్లాట ఢిల్లీని ఉప్పె నలా తాకిందన్నారు. 22ఎండ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతోపాటు జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర వేసిందన్నారు. తెలంగాణ రథ సారథి సిఎం కెసిఆర్ మరో ప్రస్థానానికి నాందిపలికారని అన్నారు. బిఆర్ఎస్ జెండా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించి చైతన్య పరచాలని పార్టీ శ్రేణులను వారు కోరారు. రాష్ట్ర సాధన ఉద్యమంనుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టి చంపండి అని కార్యకర్తల్లో స్ఫూర్తిని నింపిన మహనీయుడు కెసిఆర్అని అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుననన తొమ్మిదేండ్లలో అబ్బురపరిచే ప్రగతిని సాధించామని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధకుడు, స్వాప్నికుడు అయిన కెసిఆర్ సుపరిపాలన అంది స్తున్నారని కితాబిచ్చారు. రాష్ట్ర సాధనలో వెలకట్టలేని అమరుల త్యాగాలను స్మరించు కున్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తొమ్మిదేండ్లలో వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసుకున్నామన్నారు. దేశానికి బువ్వపెట్టే అన్న పూర్ణగా తెలంగాణ రాష్ట్ర అవతరించిందన్నారు.సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సిఎం కెసిఆర్ అనేక విప్లవాత్మక సంస్కరణలు చేపట్టారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.14ఏండ్ల మలిదశ ఉధ్యమ కాలంలో రాష్ట్రంలోని అన్ని ఊళ్లు తిరుగుతూ ప్రజల స్థితిగతులను కెసిఆర్ తెలుసుకున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత ప్రజల ఆకాంక్షలకు అను గుణంగా సుపరిపాలన అందిస్తున్నారని , బంగారు తెలంగాణ సాధనక్రమంలో ఎదురవుతుననన అనేక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధిపదంలో నడిపేందుకు సిఎం కెసిఆర్ అవిరామ కృషి చేస్తున్నారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో దేవరకొండ శాసన సభ్యులు రవీంద్రకుమార్ గెలువు దిశగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గెలిపించుకుంటామన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

*మర్రిగూడ, జూలై 17 ప్రభాతవార్త*
బిఆర్ఎస్ మంత్రులు, నాయకులు టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుపై అసత్య ప్రచారాలు మాను కోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టిడిపి మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ టిడిపి తెలంగాణలో అధికారం కోల్పోయి 19 సంవత్సరాలు అవుతున్నా నేటికీ టిడిపి అధినేతపై బిఆర్ఎస్ మంత్రులు, నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు వ్యవసాయం దండగ అన్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఈ విషయంలో ఆధారాలు ఉంటే బిఆర్ఎస్ నాయకులు చూపించాలన్నారు. ఖమ్మం సభ తరువాత టిడిపికి ప్రజల్లో రోజు రోజుకు పెరుగుతున్న ఆద రణను చూసి ఓర్వలేకనే ఇటువంటి తప్పుడు ప్రచారాలను పాల్పడు తున్నారన్నారు. ఫ్లోరిన్ ప్రాంతమైన మునుగోడుకు కృష్ణా జలాలను తాగు నీటిగా అందించిన ఘనత టిడిపిదేనన్నారు. ఉప ఎన్నికల సందర్బ ంగా



బిఆర్ఎస్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు దోమల వెంక టయ్య, పగడాల లింగయ్య, ముద్దం శ్రీనివాస్‌గౌడ్, పుప్పల యాదయ్య, నెట్టు శ్రీకాంత్, కాసర్ల అంజయ్య, వంగల సత్యనారాయణరెడ్డి, గొల్లపూడి చిన్న, గుణగంటి శ్రీరాములు, సేకోజు యాదగిరిచారి, మునగాల శ్రీనివాసరావు, భూపతి, యాదయ్య, కొట్టం జంగయ్య పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీల రాస్తారోకో

**...స్తంభించిన ట్రాఫిక్**

*త్రిపురారం,17జులై,ప్రభాతవార్త:*



తమ సర్వీస్‌ను క్రమబద్దీకరించడంతో పాటు ,పనికి తగ్గ వేతనం, ఉద్యోగోన్నతి, తదితర డిమాండ్‌లపై సమ్మె చేస్తున్న గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం మిర్యాలగూడ-నాగార్జున సాగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పోలె సాంబయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ప్రజాస్వామ్యబద్దంగా,శాంతియుతంగా గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేదన్నారు.సమ్మెను దశలవారిగా ఉధృతం చేస్తామన్నారు. సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి దైద శ్రీను, కెవిపిఎస్ నాయకులు వెంకన్న, ధర్మసమాజ్ పార్టీ కార్యకర్తలు శ్రీకాంత్, అశోక్‌లు సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దేవోజు సురేష్, ముత్తయ్య, అల్లాడి శ్రీను, మేకల సైదులు, పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, గండెమ్మ, భద్రమ్మ, సత్యనారాయణ, సాలమ్మ, తదితరులు ఉన్నారు.

# అభివృద్దిని చూసి బిఆర్ఎస్‌లో చేరికలు

*చిట్యాల, జూలై 17 ప్రభాతవార్త*
చిట్యాల పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీ చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మున్సి పల్ ఎన్నికల్లో 8వ వార్డ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేసిన కుక్కల నవనీత మోహన్ మున్సి పల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కుక్కల నవనీత మోహన్‌కు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గ్యార ఇస్తారి, అమరోజు మదన్, కుక్కల శ్రీను, పిడుగు శ్రీకాంత్‌రెడ్డి, కడారి సత్యనారాయణ, బాకి నాగరాజు, జిట్టా సాయి, బోడ దినేష్, ఎండి నయీం, బోడ రామ్, కోనేటి యాదయ్య, చింతకాయల మహేష్, అమరోజు మధుసూదన్, మేడి నర్సి ంహ, శంకర్, జిట్టా శ్రీధర్, జిట్టా చిన్న సాయి, అమరోజు వెంకన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, మున్సి పల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, కౌని ్సలర్లు జిట్ట పద్మ బొందయ్య, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, జిగిని భిక్షంరెడ్డి, సిలివేరు శేఖర్, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్, యాకరి నరేందర్, గోలి భాస్కర్, చిత్రగంటి నాగరాజు, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు





# రైతుల పక్షపాతి కెసిఆర్

**....ముడిగె ఎర్రన్నయాదవ్**

*చండూరు,17జులై,ప్రభాతవార్త:*
రైతులకోసం రైతుబంధు,రైతుబీమా,24గంటల ఉచిత కరెంటు తదితర పథకాలను ప్రవేశపెట్టింది తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్అని చండూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముడిగె ఎర్రన్నయాదవ్ అన్నారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014కు ముందు తెలంగాణ రాష్ట్రం ఎలాఉండేది,తరువాత తెలంగాణ రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందిందో ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.వితంతు పెన్షన్, ఆసరా, వృద్ధాప్య ఫించన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, ఈ ఘనత కెసిఆర్‌కి తక్కుతుందన్నారు. అదేవిదంగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, రజక,నాయీ బ్రాహ్మణులకు ఉచిత కరెంటు మెతలైన పథకాలు ప్రవేశపెట్టి ,అన్ని పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంఅన్నారు. మళ్లీ మునుగోడు గడ్డమీద బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో వివిద గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# కార్మికుల సమ్మెకు టిడిపి నాయకుల సంఘీభావం


*మర్రిగూడ, జూలై 17 ప్రభాతవార్త*




సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 12వ రోజుకు చేరింది. సోమవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజక వర్గ టిడిపి ఇంచార్జి జక్కలి ఐలయ్యయాదవ్ పార్టీ నాయకులతో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికుల సమ్మెకు పార్టీ తరపున సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. వెంటనే యూనియన్ నాయకులతో చర్చలు జరిపి సమ్మె విరమణకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన సమస్య లను పరిష్కరి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు పగడాల లింగయ్య, శ్రీనివాస్‌గౌడ్, పుప్పాల యాదయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి పరామర్శ

*త్రిపురారం,17జులై,ప్రభాతవార్త:*



మండలంలోని బడాయిగడ్డకు చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త నాగ నాయక్ ఇటీవల రోడునడ ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో ఆయనను సోమవారం బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్‌నాయక్ ,ముడిమాళ్ల బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, 10వేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఆలంపల్లి జానయ్య,జూపల్లి రవి,తదితరులు ఉన్నారు.

# మాజీ మంత్రి మోత్కుపల్లి ప్రకటన ఉమ్మడి జిల్లాలో సంచలనం



**బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తుందా.. మరోసారి బెంగపడతాడా..!**

**భువనగిరి ప్రభాతవార్త:** మాజీ మంత్రి జిల్లా రాజకీయాలను ఒంటి చేత్తో నడిపించి ప్రస్తుతం కేసీఆర్ రాజకీయ ఎత్తుగడలలో బెంగపడుతున్న ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నరసింహులు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అడుగుపెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నారు. ఇటీవల ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా తాను రానున్న ఎన్నికల్ల బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని చేసిన ప్రకటన ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చనీయ అంశమైంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి దశ నుండి ఎన్టీఆర్ పిలుపుతో టిడిపిలో చేరి అదే పార్టీలో ఆలేరు నియోజకవర్గం నుండి విజయం సాధించి దివంగత నేత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో పలుసార్లు మంత్రిగా పనిచేసి నల్లగొండ జిల్లాలో రాజకీయాలను శాసించారు. ఆలేరు నియోజకవర్గం నుంచి ఐదుసార్లు తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఒకసారి విజయం సాధించారు. రాష్ట్రంలో మంచి గుర్తింపుతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయనకంటూ ఓటు బ్యాంకు ఉంది. ఆయనకు సామాజిక వర్గంలో గట్టి పటు ఉన్నది. ఆయన రాజకీయ జీవితంలో తీసుకున్న కొన్ని తప్పుడు నిర్ణయాల వల్ల నేటి రాజకీయాల్లో వెనుకబడిపోయారని చెప్పడంలో సందేహం లేదు. ఆనాడు ప్రధానమంత్రి దివంగత నేత పీవీ నరసింహారావుపై తన సొంత పార్టీ ప్రజావేదిక పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి దేశవ్యాప్తంగా వార్తల్లోకి ఎక్కారు. ఆలేరు నియోజకవర్గం నుండి ఆయన ఏ పార్టీ నుండి పోటీ చేసిన ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపారు. కానీ మారుతున్న రాజకీయాలకు అనుగుణంగా సరైన నిర్ణయాలు తీసుకోకపోవడంతో ప్రజలకు దూరమయ్యారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా, కాంగ్రెస్ అభ్యర్థిగా, టిడిపి అభ్యర్థిగా పోటీ చేసినప్పుడల్లా ప్రజలు ఆదరించారు, గెలిపించారు. తన నియోజకవర్గానికి కానీ తుంగతుర్తి సెగ్మెంటరీలో పోడిచేసిన ప్రజలు గెలిపించారు. ఆయనకు ఆ రోజుల్లో ప్రజల్లో ఉన్న ఇమేజ్. బిఆర్ఎస్ పార్టీలో చేరిన సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయనకు దళిత బంధు ఛైర్మన్ పదవి లేదా రాజ్యసభ పదవి ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. పదవి దక్కకపోయినా నిరాశ చెందకుండా అదే పార్టీలో కొనసాగుతున్నారు. ఇప్పటికి తనకు సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయంటూ ప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఉమ్మడి జిల్లాలో ఏ సెగ్మెంట్ నుంచైనా తను బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేయడానికి కేసీఆర్ టికెట్ ఇస్తారని ఇటీవల చేసిన ప్రకటన ముఖ్యంగా అధికార పార్టీ దళిత సామాజిక వర్గ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్సీ రిజర్వుడు సీట్లు తుంగతుర్తి, నకిరేకల్ నియోజకవర్గాలు ఉన్నాయి. గాదరి కిషోర్ తుంగతుర్తి ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా నకరికల్లు ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య కొనసాగుతున్నారు. ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా ఆ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత బీఆర్ఎస్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌఐడ్ నేతగా టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసింది. మోత్కుపల్లికి ఎస్సీ రిజర్వుడు సీట్‌లో ఇవ్వాలంటే నకిరేకల్ లేదా తుంగతుర్తి లేదా ఆలేరులో ఇవ్వాల్సి ఉంది, సిట్టింగ్లకే టికెట్లు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటిస్తున్న నేపథ్యంలో మరోసారి మోత్కుపల్లికి టికెట్ వస్తుందా లేక మరోసారి కెసిఆర్ మొండిచేయి చూపిస్తారా అని అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. బిక్షమయ్య గౌడ్ మునుగోడు ఎన్నికల సమయంలో బీజేపీ పార్టీ నుండి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ హామీల మేరకు అధికార పార్టీలో చేరారు. తమ నాయకునికి ఎమ్మెల్సీ పదవి ఇస్తారని బిక్షమయ్య గౌడ్ వర్గీయులు ఆనాటి నుండి ఎదురుచూస్తున్నారు. కానీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న ఇంతవరకు పదవి దక్కలేదు. ఎమ్మెల్సీ పదవి రాకుండా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి అడ్డుకున్నారని ఆయన వర్గీయులు ఆరోపిస్తున్నారు. పార్టీలో మొదటిగా చేరిన తనకు దళిత బంధు పథకం ఛైర్మన్ పదవి ఇస్తానని ఇవ్వలేదు, రాజ్యసభ పదవి అయిన ఇస్తానన్నారు అది కూడా ఇవ్వకుండా ఇంతకాలం తనను రాజకీయంగా ఒంటరివాన్ని చేశారని, మోత్కుపల్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ టికెట్ తనకి ఇవ్వాలని గట్టి నిర్ణయంతో కేసీఆర్, కేటీఆర్ వద్ద మోత్కుపల్లి త్వరలో చర్చించనున్నట్లు తెలిసింది.

# రైతులు కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

-ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి




**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** రాష్ట్రంలో రైతాంగం అంతా రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని తరిమి కొట్టడానికి ముందుకు రావాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పల్లెపహాడ్, ఆత్మకూరు(ఎం) గ్రామాలలోని రైతు వేదికల్లో నిర్వహించిన రైతు సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. వ్యవసాయానికి మూడు గంటలు విద్యుత్ చాలని, కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ కపట చూపిస్తుందని, 24 గంటలు ఉచిత విద్యుత్ ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని ఆమె అన్నారు. రైతులు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సమావేశంలో మండల టీఆర్ఎస్ అద్యక్షుడు బీసు చంద్రగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్ కోరె భిక్షపతి, మండల కన్వీనర్ యాస ఇంద్రారెడ్డి, నాయకులు బాషబోయిన ఉప్పలయ్య, పంజాల వెంకటేశంగౌడ్, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన మండలంలోని కొరటికల్, పోతిరెడ్డిపల్లి, మోదుకుంట గ్రామాలలో నూతన గ్రామపంచాయతీల భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈస ందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామాలలో మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు, భవనాలు, త్రాగునీటి పారుదల సౌకర్యాలకు అధిక నిధులు కేటాయిస్తున్నట్లు వివరించారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, ఎంపీడీవో బీ.యాదగిరి, సర్పంచ్‌లు కోలసత్తయ్యగౌడ్, గనగాని మాధవిమల్లేశం, మామిడి లలిత, మోహన్‌రెడ్డిలు తదితరులు ఉన్నారు.

# యాదాద్రి ఆలయ పరిధిలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పరిధిలోని కొండ కింద కార్ పార్కింగ్ పక్కనే ఉన్న రింగ్ రోడ్డు వద్ద వైటిడిఏ అధికారులు నిర్మాణం చేసినటువంటి డ్రైనేజీ మార్గం నుండి డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతూ రోడ్డు మీదికి రావడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనతో మురికి నీరుతో నిండిపోయింది. ఈ క్రమంలో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు చాలా వరకు ఇబ్బందులు పడ్డారు. బస్సులు, కార్లు వాహనాలు ఆ నీటిలోనించే వెళ్తూ ఉండడం, భక్తులు ఆ నీటిలో నుంచి నడుచుకుంటూ వెళ్లాల్సి రావాల్సి ఉండడంతో గత కొన్ని రోజుల ముందు కురిసిన కొద్దిపాటి వర్షానికి ఆ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీరు వెంట వెంటనే వెళ్లకపోవడంతో అక్కడే ఉన్న కార్లు నీటిలో మునగడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు ఈ డ్రైనేజీ వ్యవస్థను సరి చేయకపోవడం పట్ల భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని కోట్ల రూపాయలతో పునర్నిర్మాణం చేసినటువంటి ఈ యాదాద్రి ఆలయానికి మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం, అధికారులు సరిగ్గా పట్టించుకోవట్లేదా, భక్తుల సమస్యలపైన అధికారులు ఎందుకు వెంట వెంటనే పరిష్కరించట్లేదు ఇప్పటికైనా ఈ సమస్లయపై వెంటనే ఆలయ అధికారులు స్పందించి మళ్లీ ఇటువంటి సమస్యలు రాకుండా చేయాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.





# పేదింటిలో రాణించిన సరస్వతీపుత్రుడు

-మోడల్ స్కూల్ నుంచి ఐఐటి స్థాయికి ఎదిగిన చైతన్యుడు



**గుండాల ప్రభాతవార్త:** ఉన్నత చదువులు చదవడానికి చేతిలో చిల్లి గవ్వలేక మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలో చైతన్య సాధనను చేర్పించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను సాధించాలన్న సంకల్పంతో మండల స్థాయిలో అత్యుత్తమైన ఫలితాలు సాధించి బాసరలోని ట్రిబుల్ ఐటీలో బీటెక్‌లో చేరారు. పాఠశాల స్థాయిలో అధ్యాపక బృందం ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థి చైతన్య సాధన పట్టుదలతో ఆరు సంవత్సరాల ట్రిబుల్ ఐటీ ఇంజనీరింగ్ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసి ఉన్నత శిఖరాలపై దృష్టి సారించారు. తనకు చిన్న తనం నుంచి ఇంజనీరింగ్ వెళ్లాలని లక్ష్యం ఉండడంతో ఐఐటీలో ఈసీఈ ఇంజనీరింగ్‌లో చేరారు. అనుకున్న లక్ష్యాన్ని మేరకు



బీటెక్‌ని పూర్తి చేసి కళాశాలకే వన్నె తెచ్చారు. ఇంజనీరింగ్‌లో 9.8 ర్యాంకు సాధించి అధ్యాపక బృందంతో శభాష్ అనిపించుకున్నారు. ఇంతటితో ఆగకుండా చైతన్య సాధన ఐఐటిలో ర్యాంకు సాధించాలని కలలుగన్నారు. మరో మారు తన చిన్నతనములో తల్లిదండ్రుల శ్రమను కల్లారా చూసి చలించిన ఆయనే నేను ఉన్నత శిఖరాలకు ఎదిగి తన తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలనే తపనతో శ్రమించి ఫిబ్రవరి నెలలో నిర్వహించిన గేట్ పరీక్ష రాశారు. మార్చి నెలలో విడుదల చేసిన గేట్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకులో చైతన్య సాధన 293 సాధించి ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకువచ్చారు. జిల్లాకే మారుమూల ప్రాంతమైన గుండాల మండల కేంద్రంలో జన్మించిన సాధన చైతన్యుడు అంది వచ్చిన అవకాశాలను ఒకవైపు సద్వినియోగం చేసుకుంటూనే విద్యాభ్యాసం దశలోనే కన్నా కళలను సాధించాలని, గేట్‌పై దృష్టి సారించి ఉత్తమ ర్యాంకును పొంది తోటి విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవడం మే కాకుండా అనుకున్న లక్ష్యాలను చేదన దిశలో చైతన్డు ముందుకు కదులుతున్నారు. ప్రస్తూతం ఐఐటి కాన్పూర్‌లో ఈసీఈలో సీటు సాధించి ఎంటెక్ పూర్తి చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. కటిక పేదరికంలో పుట్టి, పుట్టాడు కష్టాలు అధిగమిస్తూ తల్లిదండ్రుల శ్రమను వృదా పోకుండా అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు పయనిస్తున్న చైతన్య సాధనను పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక అధ్యాపక బృందం, కళాశాల వైస్ ఛైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్లు సతీష్‌కుమార్‌లు ప్రశంసలతో సన్మానించారు. తనకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తే తమ చిన్నతనం నుండి కన్నా కళలను నెరవేర్చడానికి తోడ్పడ్డ వారవుతారని చైతన్య సాధన పేర్కొన్నారు.

